ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
ఆదివారం 25, జనవరి 2026 16 పేజీలు



ప్రభాతవార్త ప్రతినిధి,ఖమ్మం : తెలంగాణలో మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల నోటిఫికేషన్ రెండు మూడు రోజుల్లో వెలువడవచ్చునని ఊహగానాలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో ఆయా మున్సిపాలిటీలలో రాజకీయం వేడెక్కింది. ఖమ్మం జిల్లాలోని ఎన్నికలు జరగనున్న వైరా, సత్తుపల్లి, కల్లూరు, మధిర, ఏదులపురం మున్సిపాలిటీలతోపాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం కార్పొరేషన్, ఇల్లందు,అశ్వరావుపేట మున్సిపాలిటీలకు ఎన్నికలు జరగనున్నాయి. దీంతో ఆయా మున్సిపాలిటీలలో ఎక్కడ నలుగురు గుమి కూడిన ఎన్నికల గురించే చర్చించుకుంటున్నారు. మరోవైపు జిల్లాలో కాంగ్రెస్, బీఆర్ ఎస్ , సిపిఐ, సిపిఎం ల తో పాటు ఇతర పార్టీలు ఎన్నికలలో పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నాయి. ఆయా వార్డులలో గెలిచే అవకాశం ఉన్న అభ్యర్థులకు టికెట్లు కేటాయించేందుకు సిద్ధమవుతున్నారు.

# పొత్తుల కోసం..

# కసరత్తు






## ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్‌తో సీపీఐ. బీఆర్ఎస్‌తో సీపీఎం..

## కొత్తగూడెం జిల్లాలో బీఆర్ఎస్ ఒంటరి పోరు?

## ఇల్లందు, అశ్వరావుపేటలో కాంగ్రెస్, సీపీఐ కలిసి పోటీ

2వ పేజీలో...

ప్రజలలో మంచితనంతో పాటు ఆ వ్యక్తులకు ఉన్న పరిచయాలను, ఆర్థిక వెసులుబాటు గమనిస్తూ టికెట్ల కేటాయింపులో జాగ్రత్తలు పడుతున్నారు. అయితే ఇంకా నోటిఫికేషన్ వెలువడనందున అభ్యర్థుల ఎంపిక విషయంలో రాజకీయ పార్టీలు ఒక అంచనాకు రాలేదు. కాగా అభ్యర్థుల ఎంపిక విషయంలో ప్రాథమికంగా గెలిచే అభ్యర్థుల విషయం లో అంచనా ఉన్నప్పటికీ వారి పేర్లను వెల్లడించకుండా జాగ్రత్త పడుతున్నారు. మరోవైపు ఆయా మున్సిపాలిటీలలో గెలిచే అవకాశం ఉన్న పార్టీల తరఫున పోటీ చేసేందుకు ఆశావాహులు వ్యూహాలు పన్నుతున్నారు. రాజకీయ పార్టీల అగ్ర నాయకులను మచ్చిక చేసుకునేందుకు ప్రయత్నాలు

# బెల్ట్ షాపుల్లో..

# కాస్ట్లీ మద్యం





## కల్తీ మద్యానికి తెర...

## ఛిద్ర మవుతున్న కుటుంబాలు..

## మందు బాబుల జేబులకు చిల్లులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న ఎక్సైజ్ శాఖ

2వ పేజీలో...

కొత్తగూడెం క్రైమ్, ప్రభాతవార్త: ఏ వ్యాపారంలో అయినా లాభ నష్టాలు ఉండొచ్చు కానీ మద్యం అమ్మకాలు లాభాలు తప్ప నష్టాలు ఉండవని నిరూపిస్తున్నారు. మద్యం అమ్మకందారులు. టెండర్ల సమయంలో అందరూ సిండికేట్ గా ఏర్పడి టెండర్లు దక్కించుకొని.. ఆ తర్వాత వారి అసలు రూపం బయటపడుతుంది. వైన్ షాపులో విక్రయాలు జరిగితే ఎంఆర్పి ధరలకే అమ్మాలి... అధిక ధరలకు విక్రయిస్తే ఎక్సయిజ్ అధికారులు యాక్షన్ తీసుకుంటారు. అదే బెల్ట్ షాపుల్లో అయితే అడిగే వారు ఎవరూ ఉండరు.. అని వైన్ షాపుల నిర్వహకుల అండదండలతో వైన్ షాపుల్లో కూడా దొరకని బ్రాండ్ మద్యాన్ని బెల్ట్ షాపుల్లో అమ్మకాలు చేయిస్తున్నారు. ఎమ్మార్పీ కంటే మరో రూ.50 అదనంగా పెంచి విక్రయిస్తుండడంతో మందు బాబుల జేబులకు చిల్లు పడుతుందని చెప్పాకతప్పదు. బెల్ట్ షాపులపై నియంత్రణ లేక పోవడంతోనే ఇలా రెచ్చిపోతున్నారంటూ ప్రజల ఆరోపిస్తున్నారు.



16వ పేజీలో...

## విద్యార్థినిలు అపరిచితుల పట్ల జాగ్రత్తగా ఉండాలి

## ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రికరెడ్డి

ఇల్లందు, జనవరి 24, ప్రభాతవార్త

విద్యార్థినిలు అపరిచితుల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని ఎస్టి ఆశ్రమ హై స్కూల్‌లో జాతీయ బాలికల దినోత్సవం అని పురస్కరించుకొని న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.




## రోడ్డు భద్రతపై పోలీసుల ప్రత్యేక నిఘా : డీఎస్పీ చంద్రభాను

16వ పేజీలో..

# పొత్తుల కోసం కసరత్తు..

(మొదటి పేజీ తరువాయి..)

ముమ్మరం చేస్తున్నారు. మరోవైపు వార్డులలోని ప్రజలకు దగ్గర అయ్యేందుకు పలు రకాల ప్రయత్నాలు చేస్తున్నారు. యువకులతో పార్టీలను ఏర్పాటు చేసి తమ వైపు తిప్పుకునేందుకు కృషి చేస్తున్నారు. కులాల వారిగా లెక్కలు వేస్తూ ఆయా కులాలకు చెందిన వారిలో ఎవరు చెబితే ఓట్లు ఎక్కువ పడతాయో వారినిదగ్గర చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. మరోవైపు ఆయా వార్డులలోని సమస్యలను తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తామని ఇప్పటినుండే హామీలు గుప్పిస్తున్నారు. ఇది ఇలా ఉండగా ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే లోపు తాము ప్రజలకు దగ్గర అయ్యేందుకు ఏ విధంగా అవకాశం ఉంటే ఆ విధంగా ముందుకు వెళ్లేలా ఆశావాహులు ప్రయత్నాలు చేస్తున్నట్లు స్పష్టంగా తెలుస్తుంది.

### జిల్లాలో బిఆర్ఎస్‌తో సిపిఎం పొత్తుకు అవకాశం...

ఖమ్మం జిల్లాలో ఎన్నికలు జరుగునున్న మధిర, వైరా, సత్తుపల్లి, కల్లూరు, ఏదులాపురం మున్సిపాలిటీలలో వివిధ రాజకీయ పార్టీల మధ్య పొత్తులు ఇంకా కొలిక్కి రాలేదు. అయితే ఈ ఐదు మున్సిపాలిటీల్లో బీఆర్ ఎస్ , సిపిఎం పార్టీలు కలిసి పోటీ చేసేందుకు ప్రాథమికంగా చర్చలు జరిగినట్లు తెలుస్తుంది. బీఆర్ ఎస్ పార్టీ ఈ మున్సిపాలిటీ అన్నింటిలో అన్ని వార్డులకు పోటీ చేయాలని అనుకుంటున్నప్పటికీ సిపిఎం బలాన్ని బట్టి ఆయా మున్సిపాలిటీలలో వార్డులను కేటాయించేలా ఇరు పార్టీల నాయకులు ప్రాథమికంగా ఒక అంగీకారానికి వచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. ఇప్పటికే జిల్లా స్థాయిలో ఆ రెండు పార్టీల నాయకులు చర్చలు జరిపి ఒక నిర్ణయానికి వచ్చారు. నోటిఫికేషన్ వచ్చిన వెంటనే పొత్తు విషయాన్ని బహిర్గతపరిచి ఎన్ని వార్డులలో ఏ పార్టీ పోటీ చేస్తుందనే విషయాన్ని ప్రకటించనున్నారు. ఈ మేరకు ఆ రెండు పార్టీలకు చెందిన కిందిస్థాయి కార్యకర్తలు కలిసికట్టుగా ఆయా మున్సిపాలిటీలలో ప్రచారం ప్రారంభించినట్లుగా తెలుస్తుంది...

### భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కాంగ్రెస్‌తో జతకట్టనున్న సిపిఎం?

స్థానిక సంస్థల ఎన్నికలలో అక్కడి ఉన్న పరిస్థితులకు అనుగుణంగా కలిసి వచ్చే పార్టీలతో కలిసి పోటీ చేయాలి అనేది సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ నిర్ణయం. అందుకని ఒకచోట ఒక పార్టీతో పొత్తు ఉంటే మరోచోట మరో పార్టీతో పొత్తు పెట్టుకోవడం జరుగుతుంది. స్థానిక పరిస్థితులను బట్టి పొత్తులు కుదుర్చుకోవాలని ఆ పార్టీ నిర్ణయించిన నేపద్యంలో ఖమ్మం జిల్లాలో బీఆర్ ఎస్ తో సీపీఎం పొత్తు కుదుర్చు కుంటుందని ఊహాగానాలు వెలువడుతుండగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మాత్రం కాంగ్రెస్ తో కలిసి సిపిఎం మున్సిపల్ ఎన్నికలలో పోటీ చేస్తుందనే ప్రచారం జరుగుతుంది. ఇప్పటికే కాంగ్రెస్ నాయకులు ఆ జిల్లా సిపిఎం నాయకత్వాన్ని కలిసి పోటీ చేద్దామని సంకేతాలు పంపినట్లు వినికిడి. ఇదే వాస్తవం అయితే కొత్తగా ఏర్పడిన కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల్లో పొత్తులు మరోలా ఉండనున్నాయి. ఇల్లందు, అశ్వారావుపేట మున్సిపాలిటీలలో కూడా ఈ రెండు పార్టీల పొత్తులు ఉండే అవకాశాలు ఎక్కువ ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం.....

### కాంగ్రెస్ తో సిపిఐ కలిసేనా?

కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికలు కాంగ్రెస్, సిపిఐ పార్టీల మధ్య అంతరాన్ని పెంచేలా కనిపిస్తుంది. ఇక్కడ ఎమ్మెల్యే సీపీఐ అభ్యర్థి కావడం ఆయన ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా ఉండడం తో కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికలను సిపిఐ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నట్లు తెలుస్తుంది. గత శాసనసభ ఎన్నికలు సందర్భంగా ఈ రెండు పార్టీలు కలిసి పోటీ చేసినప్పటికీ ఆ తర్వాత జరుగుతున్న రాజకీయ పరిణామాలను బట్టి చూస్తుంటే ఈ రెండు పార్టీల మధ్య గ్యాప్ వస్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తుంది. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కూడా కొత్తగూడెం కార్పొరేషన్ లో కాంగ్రెస్ జెండా ఎగరేలా వ్యూహం పన్నుతున్నారు. దీనివలన దీనివలన కార్పొరేషన్ మేయర్ పదవి తమకు కావాలంటే తమకే కావాలని ఇరు పార్టీల నాయకులు పట్టుబట్టే అవకాశం వుంది.ప్రాథమికంగా ఈ రెండు పార్టీల మధ్య చర్చలు ఏమీ జరగనప్పటికీ కూడా ఆయా పార్టీల అగ్ర నాయకులు ఎవరి అభ్యర్థులను వారే ఎంపిక చేసే పనిలో ఉన్నారు.కాంగ్రెస్ పార్టీకి చెందిన ఇద్దరు ఎంపీలు స్థానిక నాయకులతో కలిసి వార్డుల వారీగా బలం ఉన్న నాయకుల జాబితాను తయారు చేస్తుండగా మరోవైపు స్థానిక ఎమ్మెల్యే కూనం నేని సాంబశివరావు కూడా అన్ని వార్డులలో ప్రజాబలం ఉన్న కార్యకర్తలను గుర్తించే పనిలో ఉన్నట్లు స్పష్టంగా తెలుస్తుంది. అయితే ఇల్లందు, అశ్వరావుపేట మున్సిపాలిటీలలో మాత్రం ఈ రెండు పార్టీలు కలిసి పోటీ చేసే అవకాశాలే ఎక్కువ ఉన్నాయి.....

### ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ తో సిపిఐ పొత్తు

ఖమ్మం జిల్లాలోని ఐదు మున్సిపాలిటీలలో కాంగ్రెస్ సిపిఐ పార్టీలు కలిసి పోటీ చేసే అవకాశాలు స్పష్టంగా ఉన్నట్లు కనిపిస్తుంది. ఇప్పటికే ఆ రెండు పార్టీల నాయకులు ప్రాథమికంగా ఒక అంగీకారానికి వచ్చినట్లు విశ్వాసనీయ సమాచారం. ఏదులాపురం మున్సిపాలిటీలో సిపిఐ 12 వార్డులు అడుగుతుండగా కాంగ్రెస్ ఈ విషయంలో ఇంకా స్పష్టంగా నిర్ణయం తీసుకోలేదు. తమకు బలం ఉన్న ఏదులాపురం, ముత్త గూడెం తోపాటు మిగిలిన ప్రాంతాలలో లోని వార్డులను తమకు వదిలివేయాలని సిపిఐ స్థానిక నాయకత్వం కాంగ్రెస్ ను కోరుతున్నారు.అదేవిధంగా మధిరలో మూడు వార్డులు,వైరాలో రెండు ,సత్తుపల్లిలో ఒక వార్డులో సిపిఐ పోటీ చేసే అవకాశాలు ఉన్నాయి. కల్లూరు లో ఆ పార్టీకి బలం లేకపోవడంతో అక్కడ పోటీ చేయకపోవచ్చు. ఏది ఏమైనా ఖమ్మం జిల్లాకు చెందిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లాకు వచ్చిన తర్వాతనే పొత్తులు విషయంలో స్పష్టత వచ్చే అవకాశం ఉన్నది.....

### నోటిఫికేషన్ కోసం ఎదురుచూపు...

మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ ఎప్పుడు వస్తుందా అని రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు ఎదురుచూస్తున్నారు. ఈనెల 24 లేదా 27న నోటిఫికేషన్ వస్తుందనే ప్రచారం జరిగింది. కానీ 24న ఎన్నికల ప్రకటన రానందున 27వ తేదీన వస్తుందని పలు పార్టీ కార్యకర్తలు ఎదురు చూస్తున్నారు . 25 న ఆదివారం కావడం 26 న గణతంత్ర దినోత్సవం కావడం తో 27న నోటిఫికేషన్ కు అవకాశం ఉన్నట్లుగా పలువురు పేర్కొంటున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన తర్వాతనే ఆయా పార్టీలు పొత్తులు విషయంలో స్పష్టత ఇచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది..

# బెల్ట్ షాపుల్లో కాస్లీ మద్యం...

(మొదటి పేజీ తరువాయి..)

### బెల్ట్ షాపులపై నియంత్రణ కరువు...

ప్రస్తుతం గుడులు... బడులు లేని గ్రామాలు ఉండొచ్చు కానీ బెల్ట్ షాపులు లేని గ్రామాలు ఉండవు అన్నది అక్షర సత్యం. ఎందుకంటే ఏ గ్రామానికి వెళ్లిన ఏ వీధికి వెళ్ళినా కనీసం 10, 15 బెల్ట్ షాపులు దర్శనమిస్తుంటాయి. అయితే బెల్ట్ షాపుల నిర్వాహకులకు మద్యం వ్యాపారులు అండగా ఉంటారు. ఎందుకంటే బెల్ట్ షాపుల్లో మద్యం అమ్మడానికి కచ్చితంగా వైన్ షాపుల అనుమతితో వారి వద్ద కొనుగోలు చేయాలి... లేకపోతే ఆ బెల్ట్ షాపులపై వారి అనుచరులు, లేదా ఎక్సైజ్ సిబ్బందిని పంపించి వారిని ముప్పు తిప్పలు పెడతారు. అదేవిధంగా బెల్ట్ షాపుల్లో ఎంత ధరలకు మద్యం అమ్మకాలు చేయాలో కూడా వారు నిర్ణయం చేస్తారు. ఒకవేళ బెల్ట్ షాపుల్లో ఎందుకు ఇంత ఎక్కువ ధరకు అమ్మకాలు చేస్తున్నారని అడిగితే స్టాక్ పాయింట్ వద్ద, తమ వద్ద ఎక్కువ వసూలు చేస్తున్నారని తాము కూడా రూ. 20 లు లాభం చూసుకొని అమ్ముకుంటున్నామంటూ చెప్తున్నారు. అయితే ఎక్సైజ్ శాఖ అధికారులు బెల్ట్ షాపులపై నియంత్రణ లేకపోవడంతో బెల్ట్



షాపులో నిర్వాహకులు రెచ్చిపోతున్నారంటూ ప్రజల ఆరోపిస్తున్నారు.

### బెల్టు షాపులతో కుటుంబాలు ఛిద్రం..

ఒకప్పుడు మండల కేంద్రాలు పట్టణాల్లో వైన్ షాపులు ఉండేవి. అయితే ఇళ్లల్లో ఏదైనా ఫంక్షన్లు లేదా బంధువులు వచ్చిన సమయంలో మద్యం తీసుకొచ్చి తాగేవారు. పొలం పనులకు వెళ్లి వచ్చిన అలసిపోయినా దూర భారం కావడంతో మద్యం కొనుగోలుకు వెళ్లేవారు కారు. కానీ, ఇప్పుడు మాత్రం ప్రతి వీధిలో రెండు మూడు బెల్ట్ షాపులు ఉండడంతో పక్కనే అని వెళ్లి మద్యం సేవించడం, ఒకవేళ డబ్బులు లేకపోతే అరువు పెట్టి మరి మద్యం సేవిస్తుండడంతో కుటుంబాల్లో కలహాలు ఎక్కువవుతున్నాయి. ఏ చిన్న వేడుక జరిగిన, లేక పనులకు వెళ్లి అలసిపోయిన సమయంలో పక్కనే షాపు ఉంది కదా అని మితిమీరి మరి మద్యం సేవిస్తున్నట్లు మహిళలు ఆరోపిస్తున్నారు. దీంతో తరచూ కుటుంబాలు గొడవలు జరుగుతున్నాయని అప్పులు చేసి మరి మద్యం సేవిస్తున్నారంటూ వారు భగ్గు మంటున్నారు. ఇళ్ల మధ్యలోనే బెల్ట్ షాపులు ఉండటంతో తరచూ అల్లర్లు, గొడవలు, జరుగుతున్నాయని, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అయితే బెల్ట్ షాపులను నియంత్రించాలంటూ ప్రజలు కోరుకుంటున్నారు.

### చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న ఎక్సైజ్ శాఖ

ఎక్సైజ్ శాఖ అధికారులు చూసి చూడనట్లుగా వివరించడంతోనే గ్రామాల్లు, పట్టణంలో పుట్ట గొడుగుల్లా బెల్ట్ షాపులు పుట్టుకొస్తున్నాయంటూ స్థానికులు ఆరోపిస్తున్నారు. వైన్ షాపుల్లో సైతం నిబంధనలకు విరుద్ధంగా మద్యం అమ్మకాలు జరగడంతో పాటు కల్తీ మద్యం కూడా జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. అధికారులు నిరంతరం పర్యవేక్షించాల్సి ఉన్నాప్పటికీ తమకేమీ పట్టనట్లుగా వ్యవహరించడంతో మద్యం మాఫియా రెచ్చిపోతుందని పలువురు చెప్తున్నారు.

ఈ విషయంపై కొత్తగూడెం ఎక్సైజ్ సూపెరిండెంటెంట్ జానయ్యా ను వివరణ కోరగా... నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు జరిపితే చర్యలు తీసుకుంటామని సిబ్బందిని పంపించి పర్యవేక్షి స్తాను బెల్ట్ షాపులపై నియంత్రణ చేస్తామని చెప్పారు.



# జనసేన మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తుంది

**మున్సిపల్ ఎన్నికల్లో గట్టి పోటీ ఇస్తాం**

**నిబద్ధత కలిగిన నాయకులకు పార్టీ టికెట్ లు ఇస్తాం**

**జిల్లా కోఆర్డినేటర్ మిరియాల రామకృష్ణ**

ఖమ్మం అర్బన్, జనవరి 23 (ప్రభాతవార్త)



జనసేన పార్టీ మున్సిపల్ , కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేస్తుందనీ ఆ పార్టీ ఖమ్మం జిల్లా కో ఆర్డినేటర్ మిరియాల రామకృష్ణ తెలిపారు . బైపాస్ రోడ్డు లోని కృష్ణా ఫంక్షన్ హాల్ లో జనసేన పార్టీ ఆధ్వర్యంలో జరిగిన మీడియా సమావేశంలో ఈ విషయాన్ని తెలియజేసారు. జంపు జిలానీ నేతలను కాకుండా నిబద్ధత గల యువతను ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. ఒక పార్టీలో గెలిచి పదేళ్లు పదవులు అనుభవించి మళ్లీ మరో పార్టీలో చేరుతూ వాళ్లే కోట్లు పోసి టికెట్లు కొనుక్కుంటున్నారనీ విమర్శించారు . జరగబోయే కార్పొరేషన్, మున్సిపల్ ఎన్నికల్లో అధికార , ప్రతిపక్ష పార్టీలకు గట్టి పోటీ ఇవ్వబోతున్నామని తెలిపారు . ఈ కార్యక్రమం లో బండారు రామకృష్ణ , బానోత్ దేవేందర్ , ఉత్తమ్ , హసీనా తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో అన్ని వార్డులు కాంగ్రెస్ కైవసం చేసుకోవాలి

**-కాంగ్రెస్ నాయకులకు దిశానిర్ధేశం చేసిన**

**-మంత్రి పొన్నం ప్రభాకర్, వేం నరేందర్‌రెడ్డి**

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరుగబోయే మున్సిపల్ ఎన్నికల్లో మహబూబాబాద్ మున్సిపాలిటిలో మొత్తం 36వార్డులు కాంగ్రెస్‌పార్టీ కైవసం చేసుకోవాలని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డిలు అన్నారు. శనివారం మహబూబాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా ముందుగా స్థానిక వ్యవసాయ మార్కెట్ వద్ద పౌంటేన్‌ను ప్రారంభించారు. అనంతరం పట్టణంలోని బాలాజి గార్డెన్‌లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉమమురళినాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రజలందరు కాంగ్రెస్ వైపే ఉన్నారని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తాచాటడం ఖాయం అన్నారు. గత పదేండ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేయని అభివృద్ధిని అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల్లోనే చేసి చూపెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీదన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో వామపక్ష పార్టీలతో కలసి ఎన్నికల్లో పోటీ చేయాలని నాయకులకు సూచించారు. వామపక్ష పార్టీలు బలంగా ఉన్న వద్ద వారికి సహకరించాలని, మనకు బలం ఉన్న వార్డుల్లో వారు అండగా నిలువాలని కోరారు. మున్సిపల్ ఎన్నికల్లో టికెట్ రాని వారు నిరాశ చెందవద్దని నామినేటేడ్ పోస్టులు ఉన్నాయని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపి బలరాంనాయక్, ఎమ్మెల్యే భూక్య మురళినాయక్, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్, నెహ్రునాయక్, వెన్నం శ్రీకాంత్‌రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## వ్యవసాయ కళాశాలలో పూర్వ విద్యార్థుల ఇంటరాక్టివ్ సెషన్

*అశ్వారావుపేట రూరల్, జనవరి 24 ప్రభావార్త:*

కళాశాల ప్లేస్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో శనివారం పూర్వ విద్యార్థుల ఇంటరాక్టివ్ సెషన్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట 1990 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు పాల్గొనగా అదే బ్యాచ్‌కు చెందిన



డాక్టర్ హేమంత్ కుమార్ ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థులను ఆహ్వానించి, కళాశాలతో తమ అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ తమ అనుభవాలను పంచుకున్నారు. ఆ బ్యాచ్ టాపర్ అయిన వివి వెంకట రమణ ప్రస్తుతం కెనడా దేశంలో పనిచేస్తున్నారు. ఆయన తన జీవిత అనుభవాలు కెనడాలోని వ్యవసాయ రంగంపై సమాచారం పంచుకొని ప్రస్తుత విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ శాఖలో పనిచేస్తున్న బి వీరయ్య, రణధీర్ రెడ్డి తమ ఉద్యోగ జీవన ప్రయాణం, వ్యవసాయ శాఖలో పనిచేసిన అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ కెరీర్ ప్రణాళికలకు సంబంధించిన సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు మరియు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నారాయణపురంలో బాలిక దినోత్సవ ర్యాలీ

*అశ్వారావుపేట అర్బన్, జనవరి 24 ప్రభాతవార్త:*

జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని నారాయణపురం పంచాయతీలో శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ మడకం కుమారి ఆంధ్రయ్య మాట్లాడుతూ బాలికల సాధికారతే ప్రగతిశీల సమగ్ర తెలంగాణ నిర్మాణానికి దేశ భవిష్యత్‌కు కీలకమని అన్నారు. ప్రతీ బాలికకు నాణ్యమైన విద్య, భద్రత, ఆరోగ్యం సమాన అవకాశాలు కల్పించేందుకు ప్రతీ ఒక్కరూ క షిచేయాలన్నారు.



మంచినీటి బోరుకు మరమ్మత్తులు:

మండల పరిధిలోని నారాయణపురం పంచాయతీలోని 1వ వార్డులో రెండు సంవత్సరాలుగా మంచినీటి బోరు పనిచేయట్లేదు. విషయం తెలుసుకున్న సర్పంచ్ మడకం కుమారి శనివారం పర్యవేక్షి ంచి వెంటనే మరమ్మత్తులు చేపించారు. ఈ సందర్భంగా 1వ వార్డు ప్రజలు సర్పంచ్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమాలలో కార్యదర్శి మహేశ్వరి, ఉప సర్పంచ్ ఆకుల శ్రీను, వార్డు సభ్యులు, పసుపులేటి నరేష్, మిండా సుబ్బారావు, కూకటి రామారావు, సందీప్, ఈశ్వరయ్య



## తల్లాడ ఎంపిడిఓ శ్రీధర్‌రాజు బాధ్యతలు స్వీకరణ

*తల్లాడ, జనవరి 24, ప్రభాతవార్త*

తల్లాడ ఎంపిడిఓగా ఏ. శ్రీధర్‌రాజు శనివారం బాధ్యతలు స్వీకరించారు. గత సంవత్సరం ఫిబ్రవరి నెలలో ఎంపిడిఓగా మిట్టకోల చంద్రమౌళి పదవీ విరమణ పొందడంతో ఎంపిఓగా విధులు నిర్వర్తిస్తున్న ఏనుగు సురేష్‌బాబు ఎంపిడిఓగా బాధ్యతలు స్వీకరించి పదకొండు నెలల పాటు విధులు నిర్వర్తించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఒకరిద్దరు సిబ్బంది వెకిలిచేష్టలు చేస్తున్న ఎంపిడిఓగా పనిచేసిన సురేష్‌బాబు పాఠశాలలో ఉపాధ్యాయుడి మాదిరిగా విధులు నిర్వర్తించారని స్వల్ప విమర్శల లేకపోలేదు. అయితే గ్రామపంచాయితీ ఎన్నికలను తహశీల్దార్, ఎస్సైతో కలిసి ఎక్కడా ఘర్షణ వాతావరణం లేకుండా శాంతియుతంగా



ముగించారని గుర్తింపు కూడా లభించింది. గ్రామపంచాయితీ ఎన్నికలకు సంబంధించి విధుల్లో పాల్గొన్న వారికి వారి సంతకాలను, ఎక్విటెన్స్‌లో సిబ్బందే సంతకాలు చేసి చేతివాటం ప్రదర్శించారని గ్రామపంచాయితీలో పనిచేసే కొంత మంది సిబ్బంది ఆర్డర్లు ఇవ్వకుండా భోజనం పెట్టించి వెట్టిచాకిరి చేయించారని ఎంపిడిఓ కంటే క్రింది స్థాయి ఉద్యోగులు ఈ అక్రమాలకు పాల్పడ్డారని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఒక మాటలో చెప్పాలంటే మండల పరిషత్ కార్యాలయాన్ని హోటల్‌గా మార్చారని చెప్పవచ్చు. ఇలాంటి ఆరోపణలు ఉన్న నేపథ్యంలో ఎంపిఓగా సుదీర్ఘ కాలం పనిచేసి పదోన్నతిపై ఎంపిడిఓ గా బాధ్యతలు స్వీకరించిన శ్రీధర్‌రాజు సౌమ్యుడిగా గుర్తింపు ఉన్నా మండల పరిషత్ కార్యాలయ సిబ్బందిపై పట్టు సాధించాలంటే పనిలేకుండా విధులు నిర్వర్తిస్తున్న వారిపై గతంలో ఫించన్ల డబ్బులు కాజేసి, తిరిగి చెల్లించని వారిపై పట్టు సాధించాల్సిన అవసరం ఉంది. రాజకీయంగా చైతన్యవంతమైన తల్లాడ మండలంలో ఎంపిడిఓగా పనిచేయడం కత్తిమీద సాములాంటిదే. త్వరలో ఎంపిటిసి ఎన్నికలు కూడా జరగనుండగా నూతన ఎంపిడిఓ ముందు ఇంట గెలిచి రచ్చ గెలవడం కోసం మండలంపై అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉంది.

## ముగ్గురు సైబర్ నేరస్తులను అరెస్టు చేసిన ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు

*ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త.*

ఆన్లైన్లో ట్రేడింగ్,ఇన్వెస్ట్మెంట్ లో డబ్బులు పెడితే ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించిన రెండు వేర్వేరు కేసుల్లో ముగ్గురిని ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు కర్ణాటక ర్నాష్ట లోని బెంగుళూరు సిటీ లో అరెస్టు చేసినట్లు పోలీస్ కమిషనర్ సునిల్ దత్ తెలిపారు. కేసు వివరాలలోకి వెళితే ఖమ్మం జిల్లాకు చెందిన వ్యాపారం వేత్త కు ఫోన్ చేసి ఆన్లైన్ లో ట్రేడింగ్, ఇన్వెస్ట్మెంట్ చేస్తే అధిక లాభాలు వస్తాయని ఆశచూపి వాట్సప్, ట్రేడింగ్ లింకుల ద్వారా సుమారు 30 లక్షలు రూపాయలు ఇన్వెస్ట్మెంట్ చేసి మోసపోయిన కేసులో సైబర్ నిందుతులు మధు (38. సం) రూప (36 సం) జాయింట్ అక్కౌంట్ కి 7 లక్షల వెళ్లినట్లు తెలిపారు. మరో కేసులో ఖమ్మం జిల్లాకు చెందిన ప్రైవేట్ ఉద్యోగికి పార్ట్ టైమ్ జాబ్, ఇన్వెస్ట్మెంట్ లో డబ్బులు పెడితే ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించి, సుమారు 9 లక్షలు ఇన్వెస్ట్మెంట్ చేసి మోసపోయిన కేసులోనిందుతుడు సెంథిల్ కుమార్ (46సం) అక్కౌంట్ కు 25 వేల రూపాయిలు వెళ్లినట్లు పేర్కొన్నారు. ముగ్గురు నిందుతులను బెంగుళూరు లో అరెస్టు చేసి ఖమ్మం సైబర్ క్రైం కోర్టులో హజరు పరిచి, రిమాండ్ కి తరలించినట్లు తెలిపారు.. ఈ కేసు విచారణలో ముఖ్య పాత్ర వహించిన సైబర్ క్రైమ్ డిఎస్పీ, దిబీ.శి.జు. ఫణిందర్, ఇన్స్పెక్టర్ నరేశ్ , ఎస్సై లు ్నరజిత్ కుమార్ ,



విజయకుమార్ లను,కానిస్టేబుల్స్ భాను మూర్తి ,కిషన్ రావు , కృష్ణ రావు , నాగేంద్రమ్మ,సుప్రియా సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బందిని సీపీ అభినందించారు.




## అక్రమంగా రవాణా అవుతున్న 21,420 కిలోల సారాయి బెల్లం లారీ పట్టివేత

### 200 కిలోల పట్టిక స్వాధీనం ఒకరు అరెస్టు, మరొకరు పరారీ

### పట్టుబడిన సారాయి బెల్లం, పట్టిక విలువ రూ. 11 లక్షలు

*నేలకొండపల్లి, జనవరి 24 ప్రభాతవార్త:*

నేలకొండపల్లి ప్రొహిబిషన్, ఎక్సైజ్ సీఐ సుంకరి రమేష్ ఆధ్వర్యంలో ఎక్సైజ్ సిబ్బంది దాడులు చేసి అక్రమంగా లారీలో భారీ ఎత్తున రవాణా అవుతున్న సారాయి బెల్లం, పట్టిక ను పట్టుకుని స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను నేలకొండపల్లి ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ సీఐ సుంకరి రమేష్ శనివారం స్థానిక ఎక్సైజ్ స్టేషన్ నందు



విలేకరులకు వివరించారు. మహారాష్ట్ర నుండి ఆంధ్రప్రదేశ్ కు లారీలో అక్రమంగా 21,420 కిలోల సారాయి బెల్లం, 200 కిలోల పట్టిక తో రవాణా చేస్తున్న లారీని శుక్రవారం రాత్రి కూసుమంచి మండలం నాయకులగూడెం వద్ద ఎన్.హెచ్ 365 బిబి పై పట్టుకుని స్వాధీనం చేసుకున్నట్లు ఆయన చెప్పారు. పట్టుబడిన సారాయి బెల్లం, పట్టిక విలువ సుమారు రూ.11 లక్షలు ఉంటుందని, లారీ విలువ మరో రూ.10 లక్షలు ఉంటుందని చెప్పారు. సారాయి బెల్లం, పట్టిక ను రెండు ఆటలలో దిగుమతి చేస్తున్నట్లు గుర్తించారు. ఈ అక్రమ రవాణాకు పాల్పడిన మహారాష్ట్ర రాష్ట్రంలోని లాతూర్ జిల్లా షిర్డీ కి చెందిన లారీ డ్రైవర్ షేక్. రసూల్ ను అరెస్టు చేసినట్లు ఆయన చెప్పారు. కర్ణాటక రాష్ట్రం లోని బీదర్ జిల్లా బసవ కళ్యాణ్ కు చెందిన లారీ యజమాని సాహెబ్ ఖాన్ పరారీలో ఉన్నారని చెప్పారు. లారీ తో పాటు ఒక మొబైల్ ని స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఈ మేరకు ఇద్దరి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో నేలకొండపల్లి ప్రొహిబిషన్, ఎక్సైజ్ సీఐ సుంకరి రమేష్ తో పాటు ఎస్సైలు లత, పృథ్వి, సిబ్బంది శ్రీనివాస్, రామారావు, వెంకటేశ్వర్లు, లాలు, హరీష్, బలరాం, సునీత, శ్రీలక్షి ్మ, సంపూర్ణ, వినీత్ తదితరులు పాల్గొన్నారు.

## మార్బుల్స్ రాళ్లు మీద పడి నెమలిపురి యువకుడు మృతి

*కామేపల్లి, జనవరి 24 ప్రభాతవార్త:*

మహబూబాబాద్ జిల్లా గార్ల మండలంపుల్లూరు బంగ్లా తాండ వద్ద మార్బుల్స్ రాళ్లు మీద పడి కామేపల్లి మండలం నెమలిపురి గ్రామానికి చెందిన యువకు డు గుగులోత్ అవినాష్ (25) మృతి చెం దారు.దీంతో నెమలిపురి గ్రామంలో విషా దం నెలకొంది.అందుకు సంబంధించిన వివరాలు స్థానికుల కథనం మేరకు ఇలా ఉన్నాయి.ట్రాలీ నుంచి మార్బుల్స్ దించు తుండగా జారిపడి ఇద్దరు మృతి చెందా రు.బంగ్లా తండాకు చెందిన తరుణ్(25) అక్కడికక్కడే మృతి చెందాడు.కాగా ఈప్రమాదంలో తీవ్రంగా గాయపడిన అవి నాష్ ను గార్ల ప్రభుత్వాసుత్రికి తరలించా రు.అక్కడ పరీక్షి ంచిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లుగా నిర్ధారించారు.అవి నాష్ మృతితో వారి కుటుంబ సభ్యులు బోరున విలపించారు.అవినాష్ కు వివా హం 9 నెలల క్రితమే జరిగింది.శనివారం అవినాష్ మృతదేహానికి కుటుంబీకులు, బంధువులు,గ్రామస్తులు అంత్యక్రియలు నిర్వహించారు.



# దీటైన వార్తలు రాయడంలో వార్తపత్రిక ధిట్ట

**- భద్రాచలం ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు**



**భద్రాచలం టౌన్, ప్రభాతవార్త :**
దీటైన వార్తలు రావడంలో వార్తాపత్రిక దిట్ట అని భద్రాచలం ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు కొనియాడారు. వార్త పత్రిక రీజినల్ మేనేజర్ జాగు వెంకటరత్నం ఆదేశాల మేరకు భద్రాచలం టౌన్ రిపోర్టర్ శ్రీశ్రీ, క్రైమ్ రిపోర్టర్ లక్ష్మీ ృనరసింహా నాయుడుల ఆధ్వర్యంలో శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు వార్తాపత్రికకు సంబంధించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నిజాలను నిర్భయంగా రాయడంలో వార్తాపత్రిక అగ్రగామిగా ఉందని, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకుని వస్తూ పరిష్కార దిశగా కృషి చేస్తుందని తెలిపారు. నూతన సంవత్సరంలో వార్తాపత్రిక దినదినాభివృద్ధి చెంది ప్రజల మన్ననలు మరింతగా పొందాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీతారామ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బి.వి. రమణారెడ్డి, ఉపాధ్యక్షుడు గిరి ప్రసాద్, గౌరవ సలహాదారులు కోడూరు సత్యనారాయణ సాయుధ కార్యదర్శి జ్ఞానేందర్, కార్యవర్గ సభ్యులు పాత్రికేయులు పాల్గొనగా కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడగం శ్రీనివాస్, చింతిర్యాల రవికుమార్, బలుసు నాగ సతీష్, జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ లకావత్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సీతారామ ప్రెస్ క్లబ్ ఆఫ్ భద్రాచలం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**- ఆవిష్కరించిన భద్రాచలం ఎమ్మెల్యే డా. తెల్లం**



భద్రాచలం టౌన్ ప్రభాతవార్త : భద్రాచలం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సీతారామ ప్రెస్ క్లబ్ ఆఫ్ భద్రాచలం ఆధ్వర్యంలో 2026 సంవత్సరానికి సంబంధించిన నూతన క్యాలెండర్‌ను భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియా కీలక పాత్ర పోషిస్తోందని, ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లడంలో పాత్రికేయుల సేవలు అభినందనీయమని అన్నారు. భద్రాచలం ప్రాంత అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలులో మీడియా సహకారం మరింత అవసరమని పేర్కొన్నారు. సీతారామ ప్రెస్ క్లబ్ సభ్యులు నిజాయితీ, నిబద్ధతతో వార్తా సేవలు అందిస్తూ ప్రజల్లో అవగాహన పెంచుతున్నారని ప్రశంసించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బివి రమణారెడ్డి మాట్లాడుతూ తమ కార్యకలాపాలకు ఎల్లప్పుడూ సహకారం అందిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజాహిత కార్యక్రమాలు, సామాజిక అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి బాధ్యతాయుత పాత్రికేయతతో ముందుకు సాగుతామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సీతారామ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బివి రమణారెడ్డి, ఉపాధ్యక్షులు గిరి ప్రసాద్, గౌరవ సలహాదారులు కోడూరు సత్యనారాయణ, సహాయ కార్యదర్శి జ్ఞానేందర్, కార్యవర్గ సభ్యులు ఎర్రంశెట్టి కృష్ణ, కిరణ్, దిలీప్, శ్రీశ్రీ,, సీనియర్ ప్రెస్ క్లబ్ సభ్యులు చారుగుళ్ళ రమేష్, పి సత్యానంద్, నరసింహారావు, శ్రీనివాస్, కాటా సత్యం, శివ, అ ఖిల్ , రామకృష్ణ, సతీష్ ,వెంకట్, మదర్ రామకృష్ణ, జగన్, ప్రదీప్ తో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అన్ని వర్గాల ఆదరణ వార్తా సొంతం











**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:**
అన్ని వర్గాల ఆదరణ వార్త జాతీయ దినపత్రిక సొంతమని ఎంపీడీవో జమలారెడ్డి, మాజీ జెడ్పిటిసి బట్ట విజయ్ గాంధీ, సర్పంచులు బొర్ర సుభద్ర ,మందా నాగరాజు, బోళ్ల సైదమ్మ,పేర్కొన్నారు. శనివారం వార్త దినపత్రిక క్యాలెండర్లను తొలుత ఎంపీడీవో కార్యాలయంలో, బూర్గంపహాడ్ గ్రామపంచాయతీ కార్యాలయంలో, మొరంపల్లి బంజర గ్రామపంచాయతీ కార్యాలయంలో, టేకుల చెరువు గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో వార్త జాతీయ దినపత్రిక క్యాలెండర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవస్థలోని లోపాలను ఎత్తిచూపి సరిదిద్దే విధంగా నిష్పక్షపాతగా వార్తలు అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను వార్తల ద్వారా ప్రజాప్రతినిధులకు చేరవేసి వాటి పరిష్కారానికి వార్తా పాత్రికేయులు ముందుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు భజన ప్రసాద్,ఉప సర్పంచ్ లు గుండె వెంకన్న, పొక్కుల రవి,ఎంపీ ఓ బాలయ్య, పంచాయతీ కార్యదర్శులు భవాని, నాగిరెడ్డి, టైపిస్ట్ మాధవి, అనిల్, రాజేష్, కళ్యాణి ,రామకృష్ణ,పాత్రికేయులు గొడపర్తి రాంబాబు,తదితరులు పాల్గొన్నారు,

# శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరకు భక్తులు తరలిరండి


**- మారాయిగూడెం గ్రామంలో జాతర పనులు**

**ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు**



**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** దుమ్ముగూడెం మండలం మారాయిగూడెం గ్రామంలో జరిగే శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి తమ మొక్కుబడులు చెల్లించుకోవాలని భద్రాచలం శాసనసభ్యుడు డాక్టర్ తెల్లం వెంకట్రావు అన్నారు మారాయిగూడెం గ్రామంలో ఫిబ్రవరి మూడవ తేదీ నుండి ఫిబ్రవరి 7వ తేదీ వరకు శ్రీ సమ్మక్క సారలమ్మల జాతర నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాటు చేస్తున్నారు ఇదిలాఉండగా జాతర పనులను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు శనివారం భూమి పూజ చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరిజనుల ఇలవేల్పు దేవతలైన శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర మారాయిగూడెంలో అతి వైభవంగా జరుగుతుందని జాతరకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి తమ మొక్కుబడులు చెల్లించుకోవాలని ఆయన అన్నారు ఈ సందర్భంగా మంచినీటి బోరు నిర్మాణాన్ని ఆయన ప్రారంభించారు జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లను పూర్తిచేయాలని నిర్వాహకులను అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం ఎంపీడీవో వివేక్ రామ్ ఏఈ ఉపేందర్ మారాయి గూడెం జాతర నిర్వహణ కమిటీ సభ్యులు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.






# ఏకలవ్య పాఠశాల ప్రవేశాలకై విద్యార్థుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

**- ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్**

**భద్రాచలం ప్రభాతవార్త :**



202627 విద్యా సంవత్సరమునకు గాను తెలంగాణ ప్రభుత్వం ఏకలవ్య మోడల్ సంక్షేమ విద్యాలయాలలో 6వ తరగతి ( సీబీఎస్ఈ సిలబస్)లో ప్రవేశమునకై దరఖాస్తులు కోరుచున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం మరియు ఖమ్మం జిల్లాలలో మొత్తం 06 (భద్రాద్రి కొత్తగూడెం07 మరియు ఖమ్మం01) తెలంగాణ రాష్ట్ర ఏకలవ్య మోడల్ సంక్షేమ విద్యాలయాలలో (గండుగులపల్లి, పాల్వంచ, గుండాల, టేకులపల్లి, చర్ల, దుమ్ముగూడెం, ములకలపల్లి మరియు సింగరేణి)లలో నడపబడుతున్న పాఠశాలలలో 6వ తరగతిలో ఇంగ్లీషు మీడియం నందు (సీబీఎస్ ఈ) సిలబస్ లో ప్రవేశం పొందుటకు గాను గిరిజన బాల బాలికల నుండి ధరఖాస్తులు చేసుకోవాలని,అట్టి ధరఖాస్తులు సమర్పించు తేది:2101 2026 నుండి తేది: 20022026 (ఆన్లైన్) హెచ్ టి పి ఎస్ఎస్:// టీఎస్ ఈ ఎం ఆర్ ఎస్.తెలంగాణ.జి వో వి.ఇన్ రూ.100రుసుము చెల్లించి దరఖాస్తు చేసుకోగలరని ఆయన అన్నారు. అట్టి ధరఖాస్తు చేసుకొన్న అభ్యర్థిని అభ్యర్థులకు ప్రవేశ పరీక్ష తేది:29032026 న నిర్వహించబడునని, ఇట్టి పాఠశాలలలో ప్రవేశము పొందగోరు వారు కావలసిన పూర్తి సమాచారం కొరకు సమీపంలోని ఏదైనా గిరిజన ఏకలవ్య మోడల్ సంక్షేమ విద్యాలయాలలో సంప్రదించగలరని కోరుతూ గిరిజన విద్యార్థిని విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు ఈ సదా అవకాశాన్ని వినియోగించుకోగలరని ఆయన కోరారు. గమనిక: ప్రవేశం పొందిన విద్యార్థిని విద్యార్థులకు ఇంగ్లీషు మీడియంలో నాణ్యమైన విద్యను నిష్ణాతులైన అధ్యాప బృందంచే అందిస్తూ ప్రభుత్వం అందించే అన్ని రకముల ఉచిత సదుపాయములు కల్పించబడునని ఆయన అన్నారు.

# పాఠశాల విద్యార్థినీలకు డ్రస్సులు పంపిణీ

**- చిన్నఅరుణాచల క్షేత్రం ద్వారా అందజేత**



**దుమ్ముగూడెం . ప్రభాతవార్త:** అంతర్జాతీయ బాలికల దినోత్సవం పురస్కరించుకొని దుమ్ముగూడెం మండలం నరసాపురం గ్రామంలోనున్న చిన్న అరుణాచల క్షేత్రం ట్రస్టు ద్వారా వ్యవస్థాపక అధ్యక్షుడు శివనాగస్వామి ఆధ్వర్యంలో గోవిందాపురం ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీలకు శనివారం డ్రస్సులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా పాఠశాలలో చదువుతున్న 15 మంది విద్యార్థినీలకు డ్రస్సులను పంపిణీ చేసి శివనాగస్వామి మాట్లాడుతూ బాలికలను సంరక్షించుకుంటేనే భవిష్యత్ తరాలకు మనుగడ ఉంటుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో అరుణ సేవ గణం సేవకులు మహేష్ పాఠశాల ఉపాధ్యాయుడు వీరస్వామి పలువురు గ్రామస్తులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బాలికల అభివృద్దే దేశాభివృద్ధి

### - ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** అంతర్జాతీయ బాలికల దినోత్సవం శనివారం దుమ్ముగూడెం మండలంలోని పలు పాఠశాలలో ఘనంగా నిర్వహించారు మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో నున్న ఏకలవ్య మోడల్ పాఠశాలలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం పురస్కరించుకొని పలువురు వ్యక్తులు మాట్లాడారు అంబేద్కర్ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ప్రతినిధులు ఎఫర్ట్ డైరెక్టర్ విజయకుమార్ ఐ సి డి ఎస్ సి డి పి ఓ జ్యోతి లు మాట్లాడుతూ బాలికల హక్కులు వారి ఆరోగ్యం పౌష్టికాహారం విద్య తదితర అంశాలపై విద్యార్థినీలకు అవగాహన కల్పించారు పిల్లలకు చదువు ఎంత ముఖ్యమో పౌష్టిక ఆహారం కూడా అంతే ముఖ్యమని వారు తెలిపారు అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీలకు చిన్నారులకు పౌష్టికాహారం అందిస్తున్నట్లు సిడిపిఓ జ్యోతి అన్నారు అలాగే దుమ్ముగూడెం గ్రామంలోని కస్తూరిబా పాఠశాలలో జరిగిన ఒక కార్యక్రమంలో దుమ్ముగూడెం మండల పారా లీగల్ వాలంటీర్లు పిలక వెంకటరమణారెడ్డి గెరటాపు రమేష్ లు మాట్లాడుతూ ఆడపిల్లల హక్కులు విద్య సంరక్షణ తదితర అంశాలపై బాలికలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో



పలువురు పాఠశాల ఉపాధ్యాయులు ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పశు వైద్య శిబిరం విజయవంతం

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** దుమ్ముగూడెం మండల పరిధిలోని చిన్న బండి రేవు గ్రామంలో పశువైద్య పశు సంవర్ధక శాఖ డి ఎల్ డి ఏ వైరా సంయుక్త ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన పశు వైద్య శిబిరం విజయవంతమైంది ఈ పశువైద్య శిబిరాన్ని భద్రాచలం మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ స్థానిక సర్పంచ్ మడకం జోగయ్యలు ప్రారంభించారు ఈ సందర్భంగా 52 పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్సలు నిర్వహించారు నట్టల నివారణ పలు రకాల వ్యాధులకు చికిత్సలు నిర్వహించి రైతులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు పశువుల ఆరోగ్యం పై రైతులకు పశు వైద్యాధికారులు తగు సూచనలు సలహాలను అందించారు ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి డాక్టర్ ఎన్ లిఖిత చర్ల పశువైద్యాధికారి కె సుధారాణి


గోపాలమిత్ర సూపర్వైజర్ జకరయ్య గోపాలమిత్రులు రాంబాబు నరేష్ పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు వైసిపి అధికార ప్రతినిధి శ్యామల ఖమ్మం రాక

### - వైసిపి కార్యకర్తలను పరామర్శించనున్న శ్యామల

ఖమ్మం జనవరి 24, ప్రభాత వార్త:

వైఎస్ఆర్ సీపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార ప్రతినిధి సినీనటి అరె శ్యామల నేడు ఖమ్మం రానున్నారు. జగన్ జన్మదిన సందర్భంగా వైసిపి కార్యకర్తలపై పెట్టిన అక్రమ కేసులకు జైలుకు వెళ్లి తిరిగి బెయిల్ పై విడుదల అయిన కార్యకర్తలను ఆమె పరామర్శించనున్నారు. వైయస్సార్ కాలనీలో నేటి ఉదయం 10 గంటలకు ఆమె పర్యటించి కార్యకర్తలను



ఓదార్చనున్నారు. శ్యామల రాక సందర్భంగా ఖమ్మం వైసీపీ కార్యకర్తలు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఆమెకు స్వాగతం పలకనున్నారు. అనంతరం జరిగే కార్యక్రమంలో ఆమె ప్రసంగించనున్నారు. ఖమ్మం జిల్లాలో వైసీపీకి బలమైన క్యాడర్ ఉండటంతో జగన్మోహన్ రెడ్డి సూచనల మేరకు శ్యామల ఖమ్మం పర్యటనకు రానున్నారు. ఖమ్మం పర్యటన అనంతరం శ్యామల నూజివీడు నియోజక వర్గం చిన్నంపేట చేరుకొని మధ్యాహ్నం అక్కడ వైయస్సార్ విగ్రహ ఆవిష్కరణ చేయనున్నారు. శ్యామల పర్యటన సందర్భంగా పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరానున్నారు

## యశోద హాస్పిటల్‌లో రక్త రుగ్మతలకు చికిత్స

ఖమ్మం వైద్య విభాగం, జనవరి 23(ప్రభాతవార్త):




హైదరాబాద్ నగరానికి చెందిన యశోద హాస్పిటల్ లో రక్త రుగ్మతలకు చికిత్స విజవంతంగా నిర్వహించారు. శనివారం నగరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ...ఖమ్మం ప్రాంతానికి చెందిన ఆరు సంవత్సరాల బాబు ప్రతినెల రక్తస్రావం అవుతూ ప్లేట్లెట్స్ పడిపోయి ఇబ్బంది పడుతున్న సమయంలో తల్లిదండ్రులు సోమాజిగూడ యశోద హాస్పిటల్ ను సంప్రదించగా అక్కడున్న వైద్య బృందం వెంటనే బోన్ మ్యారో పరీక్షలు నిర్వహించగా అప్లాస్టిక్ అనిమీయ గా నిర్ధారించడం జరిగిందని దీనికి ఆల్లో జెనిక్ బోన్ మారో ట్రాన్స్ఫంటేషన్ విజయవంతంగా నిర్వహించామని తెలిపారు.సంవత్సరం అయిన తర్వాత తన ఆరోగ్యం నిలకడగా ఉందని సోమాజిగూడ యశోద హాస్పిటల్ డాక్టర్ అశోక్ కుమార్ ( హేమాటలజీ బి.యం.ట) తెలియజేశారు . హేమటాలజీ , బోన్ మరో ట్రాన్స్ ప్లాంట్ , లుకేమియా , లింఫోమా , మల్టీఫుల్ మైలోమ , అప్లాస్టిక్ అనిమియా , తల సేమియా , సికిల్ సెల్ డిసెస్ వంటి రక్త రుగ్మతలకు పెద్దలకు , పిల్లలకు సమగ్ర చికిత్స అందుబాటులో ఉందని పేర్కొన్నారు . ఇప్పటి వరకు 450 పైగా బోన్ మారో ట్రాన్స్ఫంటేషన్లు విజయవంతం చేసామన్నారు . దేశవ్యాప్తంగా ప్రపంచ స్థాయి హెమటాలజీ సేవలను అందించడమే లక్ష్యంగా యశోద హాస్పిటల్స్ ముందుకు సాగుతుందని తెలిపారు . ఖమ్మం యశోద మెడికల్ సెంటర్ ప్రతినెల నాలుగో మంగళవారం హేమ అంకాలజీ డాక్టర్ అందుబాటులో ఉంటారని అన్నారు . సంపాదించాల్సిన నెంబర్ 7075172575 . ఈ కార్యక్రమంలో డాక్టర్ విక్రమ్ కుమార్ మరియు హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు .

## విజయవంతం అయిన ఐఏఎల్ న్యాయవాదుల తరగతులు

**ఖమ్మం లీగల్ప్రభాతవార్త:** ఐఏఎల్ (ఇండియన్ అసోసియేషన్ ఆఫ్




లాయర్స్ ) ఆధ్వర్యంలో శనివారం ఖమ్మం పట్టణం లో వేధిక పంక్షన్ హాల్ లో ఐఏఎల్ ఖమ్మం జిల్లా మరియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన న్యాయవాదుల శిక్షణా తరగతులు మఖ్య అతిధిగా గా గౌరవ నందిపల్లి ఆనంద్ రావు గారు హాజరైనారు. ఈకార్యక్రమంలో బార్ కౌన్సిల్ లో పోటీ చేస్తున్న దుస్సా జనార్ధన్ , పోట్ల మాదవరావు, షేక్. లతీఫ్, ఒరుగంటి శేషగిరిరావు, జి. వి. లక్ష్మి నారాయణ, పి. పట్టాభి, శరత్ బాబు, ఎస్. పి. బాబు, ముమ్మడి సతీష్, రామాంజనేయులు, ఆర్. నారాయణ స్వామి, మందా రెడ్డయ్య, మల్లికార్జున రావుసీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వద్దిరాజుకు శుభాకాంక్షలు తెలిపిన భద్రాద్రి బిఆర్ఎస్ నేతలు

**భద్రాచలం ప్రభాతవార్త :** కొత్తగూడెంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పుట్టినరోజు సందర్భంగా మానే రామకృష్ణ, భద్రాచలం నియోజకవర్గం పూర్వ ఇన్చార్జి,కోటగిరి ప్రమోదకుమార్, సీనియర్ నాయకులు,కొల్లం జయప్రేమ్ కుమార్,సీనియర్ నాయకులు,రేపాక పూర్ణ చందర్రావు,మండల కో. కన్వీనర్ మర్యాదపూర్వం కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వద్ది రాజును శాలువా తో సత్కరించి, భద్రాచలం రాములు వారి ప్రసాదం వారికి బహుకరించారు.

## ఆడపిల్లల విద్యను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలి

### - అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

### - మైనారిటీ రెసిడెన్షియల్ విద్యా సంస్థల గోడ ప్రతులను ఆవిష్కరించిన అదనపు కలెక్టర్

ఖమ్మం విద్యా విభాగం జనవరి 24, ప్రభాతవార్త :




ఆడపిల్లల విద్యను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. అదనపు కలెక్టర్ కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శనివారం ముస్లిం మైనార్టీ ప్రతినిధులతో కలిసి మైనారిటీ రెసిడెన్షియల్ విద్యా సంస్థల గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలో 7 మైనారిటీ రెసిడెన్షియల్ విద్యాసంస్థలు నడుస్తున్నాయని, వీటిలో 6 నుంచి 12వ తరగతి వరకు నాణ్యమైన విద్య మైనారిటీలకు అందించడం జరుగుతుందని అన్నారు. ఖమ్మంలోని మైనారిటీ రెసిడెన్షియల్ విద్యా సంస్థలలో చదివిన 38 మంది విద్యార్థులకు ఐఐటీ సీట్లు, 39 మంది ఎంబీబీఎస్, 11 మంది సీఏ, 14 మంది లా సెట్ క్రాక్ చేశారని తెలిపారు.మైనారిటీ జీవితాలలో వెలుగులు నింపేందుకు ప్రభుత్వం మైనారిటీ విద్యా సంస్థలు ఏర్పాటు చేసిందని అన్నారు. మనం బాగుపడాలంటే చదువు చాలా కీలకమని అన్నారు. ఇంజనీరింగ్, మెడిసిన్, ప్రభుత్వ ఉపాధిలో మహిళలు బాగా రాణిస్తున్నారని అన్నారు. ముస్లిం వర్గాలలో బాలికల విద్యను ప్రోత్సహించాలని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన గురుకులాలో సీట్లను పూర్తి స్థాయిలో భర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి మహమ్మద్ ముజాహిద్, సిఐ రామకృష్ణ, రీజినల్ లెవెల్ కో ఆర్డినేటర్ ఎంజె అరుణకుమారి, ముస్లిం మత పెద్దలు, మస్జిద్ కమిటీ సదర్లు ( ప్రెసిడెంటు / సెక్రటరీ ), మైనారిటీ నాయకులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గన్ని బ్యాగుల స్టాక్ పటిష్టంగా భద్రపర్చాలి

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి
- ఎం.ఎల్.ఎస్. పాయింట్ వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు
- గన్ని సంచుల స్టాక్ పై గోడౌన్ మేనేజర్‌లతో సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్

ఖమ్మం, జనవరి 24, ప్రభాత వార్త :



జిల్లాలో ఉన్న గన్ని బ్యాగుల స్టాక్ పటిష్టంగా భద్రపర్చాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు.అదనపు కలెక్టర్, కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో శనివారం గన్ని సంచుల స్టాక్ పై గోడౌన్ మేనేజర్ లతో సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. బంగ్లాదేశ్ నుంచి జూట్ సరఫరాకు ఆటంకాలు ఏర్పడ్డాయని, రాబోయే రబీ సీజన్ ధాన్యం కొనుగోలుకు గన్ని బ్యాగుల ఇబ్బందులు రాకుండా మన రేషన్ షాపులు, గోడౌన్ నుంచి అందుబాటు లో ఉన్న స్టాక్ భద్రపర్చుకోవాలని అన్నారు.ప్రతి రేషన్ షాపు, ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఎంత స్టాక్ సరఫరా చేశామో రికార్డు పరిశీలించి గన్ని బ్యాగులు సరిగ్గా ప్యాకింగ్ చేసి రవాణా చేయాలని అన్నారు. రవాణ సమయంలో సంబంధిత వాహనాలను ఇతర అవసరాలకు వినియోగించడానికి వీలు లేదని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. గన్ని బ్యాగుల రవాణా సమయంలో ఒక రూట్ లో చివరి రేషన్ షాపు నుంచి ముందు సేకరించాలని, ప్రతి రేషన్ షాపు నుంచి ఎం.ఎల్.ఎస్. పాయింట్ కు గన్ని బ్యాగులు తరలించాలని, అక్కడ రాత్రిపూట గన్ని బ్యాగుల స్టాక్ చోరి కాకుండా జాగ్రత్తలు పాటించాలని, ఎం.ఎల్.ఎస్. పాయింట్ వద్ద సిసి కెమేరాలు ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. వానాకాలం లో ధాన్యం కొనుగోలు సక్రమంగా జరిగేందుకు రవాణా కాంట్రాక్టర్లు బాగా పని చేశారని అదనపు కలెక్టర్ ప్రశంసించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, గోడౌన్ మేనేజర్ లు, రవాణా కాంట్రాక్టర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో వార్షికోత్సవ పూజలు

**- పూజల్లో పాల్గొన్న రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

పాల్వంచ టౌన్, జనవరి 24 ప్రభాతవార్త:

పాల్వంచ మండలం పరిధిలోని లక్ష్మీ ౖదేవిపల్లి విరాట్ నగర్ లోని శ్రీశ్రీశ్రీ గోవిందమాంబ సమేత శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి దేవాలయం 12వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం దేవాలయం పూజారి పెద్దోజు నాగాచారి, ఆరిందల యస్వంత్ శర్మ ల ఆధ్వర్యంలో స్వామి వారికి అభిషేకాలు, పంచామృతాభిషేకాలు, మహాగణాధిపతి పూజలు, హోమ కార్యక్రమం వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని, పూజలు చేశారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ కమిటీ అధ్యక్షులు నాంపల్లి వేణుగోపాలాచారి, ప్రధాన కార్యదర్శి మోత్కురి



రవీంద్రాచారి (గోల్డ్ రవి), కోశాధికారి జుజ్జురి ప్రభాకరాచారి, కాపర్తి వెంకటాచారి, కాంగ్రెస్ నాయకులు యర్రంశెట్టి ముత్తయ్య, కోండం వెంకన్న, మహీపతి రామలింగం, వై . వెంకటేశ్వర్లు, యర్రంశెట్టి మధుసూధనరావు.., తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎల్‌హెచ్‌పిలకు రివ్యూ మీటింగ్

**- పాల్గొన్న జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి తుకారాం రాథోడ్**

**కొత్తగూడెం, జనవరి 24 ప్రభాతవార్త:** జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారామ్ రాథోడ్ ఆధ్వర్యంలో కొత్తగూడెం డివిజన్ ఎం ఎల్ హెచ్ పి లకు రివ్యూ మీటింగ్ తీసుకోవడం జరిగింది. హెల్త్ వెల్నెస్ కార్యమాలు, ఓ పి సేవలు,మధుమేహం ద్వారా మరియు రక్తపోటు ద్వారా బాధపడేవారిని గుర్తించి వారికి మందులను క్రమం తప్పకుండా అందించాలని, కాన్సర్ రోగుల గుర్తింపులో అలసత్వం వహించకూడదని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అన్ని హెల్త్ ఇండికేటర్ లు ముందజలో ఉండాలని ఆదేశాలు ఇవ్వడం జరిగినది.. అభ హాజరు విషయంలో వైద్య సిబ్బంది సమయం పాటించాలని ఆదేశాలు ఇవ్వడం జరిగినదిఈ కార్యక్రమం నందు కొత్తగూడెం ఉపజిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్



ప్రసాద్, మాత శిశు సంరక్షణ అధికారి డాక్టర్ చైతన్య, జిల్లా క్షయ నిర్మలన అధికారి డాక్టర్ పుల్లారెడ్డి , డాక్టర్ మధువరన్, ఎం ఎల్ హెచ్ పి లు లు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# సైట్ విజిట్ టెండర్లు రద్దు చేయాలి...

**- సిట్టింగ్ జడ్జి, సీబీఐతో విచారణ జరపాలి**

**- కేంద్రమంత్రిని కలిసిన కాపు కృష్ణ**

కొత్తగూడెం, జనవరి 24 ప్రభాతవార్త:



కొత్తగూడెంలో పర్యటించిన కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జీ. కిషన్ రెడ్డిని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు కలిసి వినతిపత్రం సమర్పించారు. తమ డిమాండ్లను పరిష్కరించాలని టీబీజీకేఎస్ స్టేట్ చీఫ్ జనరల్ సెక్రటరీ కాపుకృష్ణ కోరారు. వారు మాట్లాడుతూ.. ఎస్సిసీఎల్ దాదాపు రెండు సంవత్సరాలుగా రెగ్యులర్ సీఎండీ లేకుండా పని చేస్తోందని అన్నారు. సంస్థాగత తనిఖీలను బలహీనపరుస్తుందని మరియు ఏకపక్ష, రాజకీయంగా నడిచే నిర్ణయాలకు వీలు కల్పిస్తుందని చెప్పారు.1. సైట్ విజిట్ సర్టిఫికేషన్ సిస్టమ్ కింద ఇవ్వబడిన లేదా ప్రాసెస్ చేయబడిన అన్ని సింగరేణి టెండర్లను (బొగ్గు, సౌర మరియు ఇతరాలు) వెంటనే రద్దు చేయాలి.2. ప్రకాశం ఖాని, శ్రీరాంపూర్ ఓబీ, జైపూర్ పవర్ ప్లాంట్ టెండర్లతో సహా 2024 తర్వాత తీసుకున్న అన్ని సింగరేణి టెండర్లు, విధాన మార్పులు మరియు సేకరణ నిర్ణయాలపై సిట్టింగ్ గౌరవనీయ సుప్రీంకోర్టు న్యాయమూర్తి లేదా గౌరవనీయ హైకోర్టు న్యాయమూర్తి లేదా ప్రత్యామ్నాయంగా సమగ్ర సిబిఐ దర్యాప్తు ద్వారా న్యాయ విచారణ.3. కేంద్ర ప్రభుత్వం నామినేట్ చేసిన డైరెక్టర్ల మౌనం, నిష్క్రియాత్మకత మరియు ప్రజా ప్రయోజనాలను పరిరక్షించడంలో వైఫల్యానికి వారిని జవాబుదారీగా ఉంచాలని విజ్ఞప్తి చేశారు.4. వెంకటేష్ ఖని కోల్ మైన్ ని ప్రైవేట్ వారికి ఇవ్వకుండా సింగరేణి కార్మికుల తోటే నడపాలి. వినతిపత్రం ఇచ్చిన వారిలో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసాని వీరభద్రం, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య పాల్గొన్నారు.

# గంజి యాదగిరి గెలుపు కోసం ప్రచారం

కొత్తగూడెం టౌన్, జనవరి 24 ప్రభాతవార్త:

ఉమ్మడి ఖమ్మం జిల్లా న్యాయవాదులకు గాంధీ పదం చారిటబుల్ ట్రస్ట్ గౌరవ న్యాయ సలహాదారు గంజి యాదగిరిని గెలిపించాలంటూ గాంధీపదం నాయకులు కొత్తగూడెం కోర్టు ఆవరణలో ప్రచారం నిర్వహించారు. ఈ నెల 30వ తేదీన జరగబోయే బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ ఎన్నికల్లో మెంబర్గా యాదగిరి పోటీ చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో న్యాయవాదులు తమ మొదటి ప్రాధాన్యత ఓటును యాదగిరికి వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చింతలచెరువు గెర్షోము, న్యాయవాదులు, గాంధీ పదం






సభ్యులు పాల్గొన్నారు.

# ఎల్టా రాష్ట్ర స్థాయి పోటీల్లో మేధా శ్రీ.. ద్వితీయ స్థానం

కొత్తగూడెం ఎడ్యుకేషన్, జనవరి 24 ప్రభాతవార్త:

ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ తెలంగాణ ఆధ్వర్యంలో ఎస్సీఆర్టి సంయుక్తంగా హైదరాబాదులోని అనురాగ్ యూనివర్సిటీలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్రస్థాయి ఎడ్యు క్వెస్ట్ ఆంగ్ల సీనియర్ విభాగంలో.. ,స్ట్రీమ్ వన్ పోటీలలో రాష్ట్ర ద్వితీయ బహుమతిని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల తొమ్మిదవ తరగతి ఇంగ్లీష్ మీడియం విద్యార్థిని మేధా శ్రీ సాధించిందని ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు షేక్ దస్తగిరి, జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్స్ మీరా హుస్సేన్లు తెలిపారు. ఈ బహుమతి ని ఎస్ సి ఈ ఆర్ టి ఇంగ్లీష్ విభాగం ఫాకల్టీ హెడ్ మంగారెడ్డి చేతులమీదుగా 5000 నగదు ప్రశాంస పత్రము మెమెంటో లను మేధా శ్రీ అందుకున్నది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో ఏజెన్సీ ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థులు ఆంగ్ల ప్రతిభ పాటవ పోటీలలో రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానం సాధించటం మన జిల్లాకు ఎంతో గర్వకారణం అన్నారు. రాష్ట్రస్థాయిలో ఏడుక్వెస్ట్ సీనియర్ స్ట్రీమ్ వన్ విభాగంలో రాష్ట్ర ద్వితీయ స్థానాన్ని పొందిన మేధాశ్రీ నీ పలువురు టీచర్స్ అభినందించారు. ఆంగ్లంలో అనర్గళంగా మాట్లాడే ఎడ్యుకేస్టు విభాగంలో రాష్ట్ర ద్వితీయ స్థానాన్ని పొందిన విద్యార్థి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షి ంచారు. ఈ విద్యార్థిని గైడ్ టీచర్ బి అరుణ కృషిని అభినందించారు. ఆంగ్ల పోటీల వలన విద్యార్థులలో పోటీ తత్వం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ట సభ్యులు అరుణ, మాధవి, మురళి, స్వాతి, రాష్ట్ర స్థాయి లో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.







# ఎన్నికల అధికారిగా లక్కినేని నియామకం

కొత్తగూడెం లీగల్, జనవరి 24 ప్రభాతవార్త:



ఈ నెల 30వ తేదీ (శుక్రవారం) నాడు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్న తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బార్ అసోసియేషన్ పరిధిలో జరగనున్న ఎన్నికలకు గాను, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణను ఎన్నికల అధికారిగా నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఉత్తర్వులు జారీ చేసింది. లక్కినేని సత్యనారాయణ గతంలో 2018 సంవత్సరంలో జరిగిన బార్ కౌన్సిల్ ఎన్నికలను కూడా ఎన్నికల అధికారిగా విజయవంతంగా నిర్వహించిన అనుభవం కలిగి ఉన్నాడు. ఎన్నికల నిర్వహణలో ఉన్న అనుభవం, నిష్పక్షపాతత్వం, పారదర్శకతపై ఉన్న విశ్వాసంతోనే ఈ బాధ్యతను మరోసారి అప్పగించినట్లు బార్ కౌన్సిల్ వర్గాలు వెల్లడించాయి. ఈ నియామకం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయవాదుల్లో సంతోషం వ్యక్తం చేశారు, ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా సాగుతాయనే నమ్మకాన్ని పలువురు న్యాయవాదులు వ్యక్తం చేస్తున్నారు.

# ఏరియా ఉత్తమ ఉద్యోగులు ఎంపిక...

రుద్రంపూర్, జనవరి 24 ప్రభాతవార్త:

77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా కొత్తగూడెం ఏరియాకు గాను (సెంట్రల్ ప్రోగ్రాం) కు ఏరియా ఉత్తమ అధికారి గా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న ఎం. షాలేం రాజు ఎంపికగా ఉత్తమ ఉద్యోగి గా బి. సురేష్ బాబు, ఎలక్ట్రీషియన్ (ఓసిపి), వికే ఓసి ఎంపిక అయ్యారు. గనుల వారి ఉత్తమ ఉద్యోగులుగా 1) కాంపల్లి వాసు, వైండింగ్ ఇంజన్ ఆపరేటర్, పద్మావతిఖని, 2) వళ్ళాల సాంబ మూర్తి , కోల్ కట్టర్, పద్మావతిఖని, 3) ఎం. రామ కృష్ణ ప్రసాద్, ఈపి ఫిట్టర్ కమ్ మెకానిక్, వికే కోల్ మైన్స్, 4) చిల్లపల్లి. రామకృష్ణ, సర్వేయర్, వికే కోల్ మైన్స్ 5) కుందూరు శ్రీనివాస్ రెడ్డి, కన్వేయర్ ఆపరేటర్, ఆర్.సి.హెచ్.పి ఎంపిక చేయడం జరిగింది. వీరికి 26 న రుద్రంపూర్ జయశంకర్ స్టేడియం నందు ఉదయం 09.30 గంటలకు జరుగు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేంరాజు చేతుల మీదుగా సన్మానం జరుగును.అలాగే కొత్తగూడెం ఏరియా ఉత్తమ అధికారిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న ఎం. షాలేం రాజు కి, ఉత్తమ ఉద్యోగి గా బి. సురేష్ బాబు, ఎలక్ట్రీషియన్ (ఓసిపి), వికే ఓసి సింగరేణి కార్పొరేట్ సెంట్రల్ ఫంక్షన్ లో జరుగు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో సింగరేణి కాలరీస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ డి. కృష్ణ భాస్కర్ చేతుల మీదుగా సన్మానం జరుపబడును.



బి. సురేష్ బాబు, ఎలక్ట్రీషియన్ (ఓసిపి), వికే కోల్ మైన్స్



ఎం. రామ కృష్ణ ప్రసాద్, ఈపి ఫిట్టర్ కమ్ మెకానిక్, వికే కోల్ మైన్స్



కాంపల్లి వాసు, వైండింగ్ ఇంజన్ ఆపరేటర్, పద్మావతి ఖని



కుందూరు శ్రీనివాస్ రెడ్డి, కాన్వేయర్ ఆపరేటర్, ఆర్.సి.హెచ్.పి

# భరత్ స్కూల్‌లో ఓటర్స్ డే మాక్ పోలింగ్

## - ఓటు విలువను చిన్ననాటే బోధించిన వినూత్న ప్రయత్నం

ప్రభాతవార్త మధిర నియోజకవర్గ ప్రతినిధి :






భవిష్యత్తు పౌరుల్లో ప్రజాస్వామ్య స్ఫూహను నాటే దిశగా భరత్ స్కూల్ మరో ఆదర్శ కార్యక్రమాన్ని నిర్వహించింది. జాతీయ ఓటర్స్ డే సందర్భంగా భరత్ స్కూల్ ప్రాంగణంలో ప్రీ-ప్రైమరీ విద్యార్థులతో ఓటింగ్ ప్రక్రియపై మాక్ పోలింగ్ కార్యక్రమాన్ని శనివారం అత్యంత ఆకర్షణీయంగా ఏర్పాటు చేశారు. పిల్లలకు ఓటింగ్ విధానం సులభంగా అర్థమయ్యేలా నిజమైన పోలింగ్ స్టేషన్‌ను తలపించే విధంగా సెటప్ ఏర్పాటు చేశారు. ఓటర్ స్లిప్, పోలింగ్ బూత్, బ్యాలట్ బాక్స్ వంటి అంశాలతో చిన్నారులు స్వయంగా ఓటు వేసే అనుభూతిని పొందారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజాస్వామ్యంలో ఓటు ఎంత ముఖ్యమో, ప్రతి పౌరుడి బాధ్యత ఏంటో చిన్నారులకు స్పష్టంగా తెలియజేశారు. చిన్న వయసులోనే ఓటు హక్కుపై అవగాహన కల్పించడం భవిష్యత్తులో బాధ్యతాయుతమైన ఓటర్లుగా వారు ఎదగడానికి దోహదపడుతుందని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా సమాజానికి ఉపయోగపడే విలువలను విద్యార్థుల్లో పెంపొందించడమే లక్ష్య         ంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ విద్యాలత మేడమ్ మాట్లాడుతూ, "చిన్నారుల్లో ప్రజాస్వామ్య స్ఫూహను నాటడం ఎంతో కీలకం. ఈ మాక్ పోలింగ్ ద్వారా వారు ఓటు విలువను ఆనందంగా నేర్చుకున్నారు" అని పేర్కొన్నారు. కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించిన ఉపాధ్యాయులను, ఆసక్తిగా పాల్గొన్న చిన్నారులను ఆమె ప్రత్యేకంగా అభినందించారు. భరత్ స్కూల్ నిర్వహించిన ఈ వినూత్న ప్రయత్నం విద్యతో పాటు పౌర బాధ్యతలను కూడా చిన్ననాటే నేర్పించాల్సిన అవసరాన్ని మరోసారి గుర్తు చేస్తోంది.

# పాల్వంచలో ఘనంగా ఉచిత పశువైద్య శిబిరం

## - పేటచెరువు మైత్రి సెంటర్‌లో పశువులకు వైద్య సేవలు

**పాల్వంచ టౌన్, జనవరి 24(ప్రభాతవార్త):**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం పరిధిలోని పేటచెరువు గ్రామంలో మైత్రి సెంటర్ వద్ద శనివారం ఉచిత పశువైద్య శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ శిబిరాన్ని మండల పశువైద్యాధికారి డాక్టర్ రమేష్ జ్యోతి ప్రజ్వలన చేసి అధికారికంగా ప్రారంభించారు. ఈ శిబిరానికి పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో రైతులు తమ పశువులతో హాజరయ్యారు. పశువైద్య నిపుణులు పశువులకు సమగ్ర ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వ్యాధి నిరోధక టీకాలు వేశారు. అదేవిధంగా పశువులకు అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రమేష్ మాట్లాడుతూ, పాడి రైతులు పశువుల ఆరోగ్యంపై నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వం నిర్వహించే ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఇందు తేజ (యానంబైలు పశువైద్యాధికారి), డాక్టర్ రాజేందర్ (మొరంపల్లి బంజర), రాంజీలాల్ (ఎల్.ఎస్.ఏ), సాయి ప్రకాష్ (గోపాలమిత్ర సూపర్వైజర్), మైత్రి రాము, అజ్గర్, ప్రసాద్ (గోపాలమిత్ర) తదితరులు పాల్గొన్నారు. ఈ శిబిరం ద్వారా పెద్ద సంఖ్యలో పశువులకు వైద్య సేవలు అందడం పట్ల స్థానిక రైతులు హర్షం వ్యక్తం చేశారు.

# మోడ్రన్ ఇఖ్రా స్కూల్‌లో ముందస్తు గణతంత్ర సంబరాలు

**కొత్తగూడెం టౌన్, జనవరి 24 ప్రభాతవార్త:**




కొత్త గూడెం కార్పోరేషన్ 14 వ వార్డు సుభాష్ చంద్రబోస్ నగర్ రామవరం లోని మోడ్రన్ ఇఖ్రా స్కూల్ లో 77 వ గణతంత్ర దినోత్సవ ముందస్తు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కర్సస్పాండెంట్ షేక్ అబ్దుల్ బాసిత్ మాట్లాడుతూ... భారత దేశం ప్రపంచ దేశాలన్నింటి కన్న అత్యుత్తమ రాజ్యాంగ కలిగి దేశం అని, ఎన్ని కులాలు, మతాలు బిన్న సంస్కృతులు కలిగిన ఉన్న మనమంతా ఒక్కటే, ఎలాంటి హెచ్చుతగ్గులు లేకుండా అందరికీ సమాన హక్కులు బాధ్యతలు ఇచ్చింది అని అలాంటి రాజ్యాంగాన్ని అందరూ గౌరవించాలని తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారులు తెలుగు, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో రాజ్యాంగం ఔన్నత్యాన్ని చాటి చెప్పే ప్రసంగాలు, దేశభక్తి గీతాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు పర్వీన్ సుల్తానా, టీచర్లు నసరత్, శిరీషా, విజయలక్ష్మి      ్మ, నాజీయా, నీలా, సరస్వతీ, అనితా, జేఫీషా, సల్మా, సుహాన తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ గర్ల్ చైల్డ్ డే ఘనంగా నిర్వహణ...

**లక్ష్మీ      ్మదేవిపల్లి, జనవరి 24 ప్రభాతవార్త:**




కొత్తగూడెంలోని రామచంద్ర డిగ్రీ కళాశాలలో మహిళా విభాగం ఆధ్వర్యంలో నేషనల్ గర్ల్ చైల్డ్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ఎఫ్. ఏ. సి. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి . పద్మ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డి. భద్రయ్య మాట్లాడుతూ... బాలికల విద్య, ఆత్మవిశ్వాసం, సాధికారత దేశ భవిష్యత్తును నిర్దేశిస్తాయని పేర్కొన్నారు. ప్రతి బాలికకు సమాన అవకాశాలు కల్పించినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ప్రొఫెసర్ పద్మ మాట్లాడుతూ... బాలికల హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, విద్య ద్వారా బాలికలు అన్ని రంగాలలో ముందుకు రావాలని సూచించారు. మహిళా సాధికారతా విభాగ సమన్వయ కర్త డాక్టర్ విద్యా ప్రవీణ మాట్లాడుతూ లింగ సమానత్వం, బాలికల భద్రత, ఆరోగ్యం మరియు విద్యపై అవగాహన కల్పించడం ఎంతో అవసరమని అన్నారు. బాలికలు తమలోని ప్రతిభను గుర్తించి ధైర్యంగా ముందుకు సాగాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# యువతకు అవకాశం కల్పించాలి...

## - కార్పొరేటర్‌గా టికెట్ ఇవ్వాలని వినతి...

**కొత్తగూడెం టౌన్, ప్రభాతవార్త:** యువతకు రాజకీయాల్లో అవకాశం కల్పించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ నుండి 56వ డివిజన్ టికెట్ ఆశిస్తూ మనుబోతుల సాయి దీప్తి(ఎం టెక్) చదువుకున్న గ్రాడ్యుయేట్ అభ్యర్థిగా బరిలోకి దిగబోతున్నారు. కాంగ్రెస్ పార్టీ తమకు అవకాశం కల్పించాలని కోరారు. రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసే యువత కు ఎన్నికల్లో అవకాశం కల్పించాలని అసెంబ్లీ ఎన్నికల సమయంలో చెప్పిన మాటలు గుర్తు చేసారు. కాంగ్రెస్ పార్టీ పెద్దలు 56వ డివిజన్ టికెట్ మాకు కేటాయించి కాంగ్రెస్ యువతకు రాజకీయాల్లో పెద్ద పీట వేస్తున్నట్టు ప్రజలకు తెలియజేయాలనీ కోరారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# పాల్వంచలో ఉద్రిక్తత

## - చెత్త బండ్లను అడ్డుకున్న ఎర్రగుంట గ్రామస్తులు

**పాల్వంచ టౌన్, జనవరి 24(ప్రభాతవార్త):**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రగుంట గ్రామ సమీపంలో చెత్త తరలింపు వ్యవహారం ఉద్రిక్తతకు దారితీసింది. గ్రామానికి సమీపంలో మున్సిపల్ అధికారులు విచ్చలవిడిగా చెత్తను కుమ్మరిస్తుండటం, సాయంత్రం వేళల్లో ఆ చెత్త కుప్పలకు నిప్పు పెడుతుండటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితిని నిరసిస్తూ శనివారం ఎర్రగుంట గ్రామస్తులు చెత్త తరలిస్తున్న మున్సిపల్ ట్రాక్టర్లు, వాహనాలను అడ్డుకొని ఆందోళన చేపట్టారు. గ్రామ పరిసర ప్రాంతాలన్నీ విషపూరిత పొగతో నిండిపోతున్నాయని, దుర్వాసన భరించలేని స్థాయికి చేరిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్తుల కథనం ప్రకారం మున్సిపాలిటీకి చెందిన చెత్త మొత్తం ఎర్రగుంట గ్రామ సమీపంలోనే వేస్తుండగా, సాయంత్రం సమయంలో వాటికి నిప్పు పెట్టడం వల్ల ఊరంతా పొగ కమ్మేస్తోంది. దీని కారణంగా చిన్నపిల్లలు, వృద్ధులు దగ్గు, శ్వాసకోస సమస్యలతో అనారోగ్యానికి గురవుతున్నారని తెలిపారు. ఇంట్లో ఉండలేని పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో ఆగ్రహించిన గ్రామస్తులు చెత్త బండ్లను ముట్టడించారు. తమ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేవరకు, ఎర్రగుంట సమీపంలో చెత్త వేయడం పూర్తిగా నిలిపివేయేవరకు తమ ఆందోళన కొనసాగుతుందని గ్రామస్తులు స్పష్టం చేశారు.

# ఇకనుంచి ఆన్లైన్లోనే ఇసుకను బుక్ చేసుకోవాలి...

**చుంచుపల్లి, జనవరి 24 ప్రభాతవార్త:**



మన ఇసుక మన వాహనం ఆన్లైన్ పోర్టల్ లో ఇసుకను బుక్ చేసుకోవాలని ఎంపీడీవో సుభాషిని తెలిపారు. శనివారం చుంచుపల్లి మండల పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మనం మాట్లాడారు. ఈ సందర్భంగా మన ఇసుక మన వాహనం పోర్టల్ గురించి కార్యదర్శులకు అవగాహన కల్పించారు. మన ఇసుక మన వాహనం పోర్టల్ లో ఆన్లైన్ ఏ విధంగా చేయాలి అనే విషయాలను వివరించారు. ఇందిరమ్మ ఇల్లు అద్భుతాలు ఫ్రీగా ఇసుక ఇవ్వడం జరుగుతుందని, ముందుగా భవన యజమాని సంబంధిత పత్రాలను అప్లోడ్ చేసి తీసుకొని తహసిల్దార్, ఏ సెక్రటరీ పరిధిలో వస్తుందో ఆన్లైన్ ద్వారా అప్లై చేసుకుంటే నేరుగా ఇసుకను చేరవేస్తారని తెలిపారు. చుంచుపల్లి మండలంలోపహా మండలంలో పెనుబల్లిలో మాత్రమే ఇసుక లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కృష్ణ, అన్ని పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ కార్యాలయంలో వద్దిరాజు జన్మదిన వేడుకలు

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం :

ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్ లో ఎంఎల్సీ,ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ ఆధ్వర్యంలో ఘనంగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు.ఎంపీ రవిచంద్ర పుట్టినరోజు సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో పలువురు నాయకులు,కార్యకర్తలు కేక్ కటింగ్ చేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఎమ్మెల్సీ ,ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఇతర ముఖ్య నాయకులు మాట్లాడారు.పార్టీ కార్యాలయం లో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు ,అభిమానులు ఎంపీ రవిచంద్రకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు..రవిచంద్ర కి శుభాకాంక్షలు తెలిపిన వారిలో మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఖమర్, ఉప్పల వెంకటరమణ, ఖమ్మం నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షు పగడాల నాగరాజు, రూరల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్, గిరిబాబు, కార్పొరేటర్ లు మబ్బుల్, కూరాకుల వల్ల రాజు,



శీలంశెట్టి వీరభద్రం, దండ జ్యోతి రెడ్డి, పార్టీ నాయకులు ముత్యాల వెంకట అప్పారావు, రంగిశెట్టి కోటేశ్వర రావు, భాష బోయిన వీరన్న, తెలంగాణ ఉద్యమకారులు పగడాల నరేందర్, లింగన్న పోయిన సతీష్, నాయకులు సద్దాం షేక్, బలుసు మురళీకృష్ణ, ఎలమద్ది రవి, మహమ్మద్ రఫీ, షేక్ షకీనా, షారుక్, ఉస్మాన్, నెమలికొండ వంశీ తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ విద్యారంగ సంస్కరణలు దేశానికి ప్రమాదకరం

- శాస్త్రీయ, ప్రజాస్వామ్య విద్య కోసం సమాజమంతా సంఘటితం కావాలి
- పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభలో హెచ్.సి.యు. ప్రొఫెసర్




**ఖమ్మం టౌన్, జనవరి 23(ప్రభాతవార్త):**

కేంద్రంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు విద్య రంగంలో వ్యాపార లావాదేవీలే ధ్యేయంగా, పెట్టుబడిదారి వర్గాల ప్రయోజనాలే లక్ష్యంగా చేస్తున్న సంస్కరణల దేశానికి తీవ్ర ప్రమాదకరంగా మారాయని, దేశంలో శాస్త్రీయ, ప్రజాస్వామ్య విద్య ద్వారానే సమానత్వ సమాజ ఏర్పాటు సాధ్యమని దీనికోసం విద్యార్థులు, మేధావులతోపాటు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు సంఘటితంగా పోరాడాలని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ పి.లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. శనివారం ఖమ్మం జిల్లా కేంద్రంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభల నిర్వహణలో భాగంగా రాష్ట్రవ్యాప్త విద్యార్థి ప్రతినిధులతో రెండవ రోజు కొనసాగింది. ఈ మహాసభ ప్రారంభానికి ముందు పి.డి.ఎస్.యు. బిగిపిడికి జెండా ను తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ ఆవిష్కరించగా, విద్యార్థి అమరవీరులను స్మరిస్తూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.అనిల్ సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టరు. మహాసభ ప్రతినిధులు విద్యార్థి అమరులకు రెండు నిమిషాలు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన మహాసభలో .. ఆహ్వాన సంఘం గౌరవ అధ్యక్షులు ప్రముఖ విద్యావేత్త ఐ.వి. రమణారావు తొలి పలుకులు పలుకుతూ సమాజ మార్పులో విద్యార్థులు క్రియాశీలక పాత్ర పోషించాలని, వివిధ దేశాల్లో విద్యార్థులు నిర్వహించిన పోరాటాలు ప్రపంచ దశ,దిశ లనే మార్చి వేశాయని గుర్తు చేశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ పి.లక్ష్మీనారాయమహాసభలను ప్రారంభిస్తూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగంలో సామాజిక శాస్త్రాలను పథకం ప్రకారం సమాధి చేస్తూ, మార్కెట్ ఓరియెంటెడ్ కోర్సులను ప్రవేశ పెడుతూ విద్య రంగాన్ని పూర్తిగా వ్యాపార మయంగా మార్చి వేస్తున్నారని, దీంతో ఆర్థిక బలహీనతతో ఉన్న పేద కుటుంబాల విద్యార్థులు నాణ్యమైన విద్యకు దూరమవుతున్నారని తెలిపారు. ప్రభుత్వాలు అమలు చేస్తున్న ఆర్థిక విధానాల ఫలితంగానే దేశంలో పేదరికం, నిరుద్యోగం, అణచివేతలు, సామాజిక, ఆర్థిక అసమానతలు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం రేషనలైజేషన్ పేరిట వేలాది ప్రభుత్వ పాఠశాలలు మూసివేస్తున్నదని, ప్రభుత్వ విద్యాసంస్థల అభివృద్ధిని పూర్తిగా విస్మరిస్తూన్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎమ్మెల్యే, ఎంపీల కాంట్రాక్ట్ కమిషన్ల కోసం, కార్పొరేట్ పెట్టుబడిదారి బహుళ జాతి కంపెనీల లాభాల కోసం మాత్రమే స్కిల్ ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, స్కిల్ యూనివర్సిటీలు ఏర్పాటు చేస్తున్నారని తీవ్రంగా ఆక్షేపించారు. ఎన్నికల ముందు విద్యారంగానికి 15 నిధులు కేటాయిస్తామని చెప్పి నేడు ముఖ్యమంత్రి ముఖం చాటేసారని అన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యా విధానం 2020 అమలు వలన దేశ లౌకిక వ్యవస్థ, భిన్నత్వంలో ఏకత్వ స్ఫూర్తి, ప్రజాస్వామిక లక్ష్యాలు ప్రమాదంలో పడ్డాయని అన్నారు. విద్యారంగంలో కాషాయీకరణ విధానాలను వేగంగా తీసుకువస్తూ, ప్రశ్నించలేని మెదళ్లను తయారు చేయడమే పనిగా పెట్టుకొని, భారత రాజ్యాంగ లక్ష్యాలకు విరుద్ధంగా, మత రాజ్యాన్ని స్థాపించే కుట్రలకు మోడీ ప్రభుత్వం పాల్పడుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేటి విద్యార్థులు ప్రగతిశీల భావజాలాన్ని అలవర్చుకొని, కుల, మతోన్మాద దోపిడి భావజాల వ్యాప్తిని అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. టి.పి.టి.ఎఫ్.రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి వి.మనోహర్ రాజ్ మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం రాజ్యాంగబద్ధ సంస్థలను తన చెప్పు చేతుల్లో పెట్టుకొని ప్రజల హక్కులను, ప్రశ్నించే గొంతులను అణచివేస్తూ, దేశ రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్య మనుగడను ప్రశ్నార్థకంగా మార్చి వేస్తున్నదని అన్నారు. ఈ మహాసభలో వివిధ వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొని సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు, ఎర్ర అఖిల్ కుమార్, ఎం.నరేందర్, ఎస్.రాకేష్, సహాయ కార్యదర్శులు ఎం.సాయి, కర్క గణేష్, జి.సురేష్,వి. వెంకటేష్, రాష్ట్ర నాయకులు హాలో అలువాల నరేష్, ఎల్. అనిల్, అంగిడి కుమార్, మునిగేల శివప్రసాద్,బి.అజయ్, అషూర్, వి.కావ్య,పి.అనూష, గుమ్మడి చైతన్య,దీక్షీ త, సీతారాం,మధు, అశోక్ తదితరులు పాల్గొన్నారు. మహాసభలో అరుణోదయ కళాకారులు ఆలపించిన విప్లవ గేయాలు, సంస్కృతిక కార్యక్రమాలు మహాసభ ప్రతినిధులను ఉత్తేజపరిచాయి.




# టియుడబ్ల్యూజే(ఐజేయు) డైరీని ఆవిష్కరించిన కలెక్టర్

- యూనియన్ రాష్ట్ర, జిల్లా నాయకులకు అభినందనలు

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం:



టియుడబ్ల్యూజే(ఐజేయు) జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర కమిటీ రూపొందించిన డైరీలను ఖమ్మం జిల్లా కలెక్టర్ దురుశెట్టి అనుదీప్ శనివారం ఖమ్మం లోని తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సమస్యలపై కలెక్టర్ చర్చించారు. సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. డైరీ ఆవిష్కరణ సందర్భంగా నాయకులకు, జర్నలిస్టులకు అభినందనలు తెలిపారు. యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామనారాయణ, రాష్ట్ర కమిటీ సభ్యులు మాటేటి వేణుగోపాల్, సామినేని మురారి, జాతీయ కమిటీ సభ్యులు నలజాల వెంకటరావు, జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి మైస పాపారావు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు మామిడాల భూపాల్, కార్యదర్శి మహేందర్, ఖమ్మం నగర కమిటీ అధ్యక్ష కార్యదర్శులు చెరుకుపల్లి శ్రీనివాస్, నంచర్ల జనార్ధన చారి, జిల్లా కోశాధికారి నాగండ్ల శివ, జిల్లా నాయకులు ఏగినాటి మాధవరావు, ఏలూరి వేణుగోపాలరావు, పసుపులేటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియమాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

- ఖానాపురం హవేలీ సిఐ భాను ప్రకాష్

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త:** విద్యార్థులు ట్రాఫిక్ నియమాలను తాము పాటించడంతో పాటు, ఇతరులను కూడా పాటించేలా ప్రేరేపించాలని ఖమ్మం అర్బన్ ఇన్స్పెక్టర్ భానుప్రకాష్ అన్నారు.రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా, తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ చేపట్టిన "అరైవ్ అలైవ్ క్యాంపైన్-2026" కార్యక్రమంలో భాగంగా, నగరంలోని ఇన్ ఫీల్డ్ స్కూల్ విద్యార్థులకు ఖమ్మం అర్బన్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఒక చిన్న ట్రాఫిక్ ఉల్లంఘన ఒక ప్రాణాన్ని అంతం చేయగలదని అన్నారు.రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అనే అంశాలను విద్యార్థులకు నిర్దేశించారు. హెల్మెట్ ధరించడం, సీట్‌బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపకూడదని, అలాగే తప్పుదారి డ్రైవింగ్ వల్ల జరిగే ప్రమాదాలపై అవగాహన కల్పించారు. విద్యార్థుల ద్వారా కుటుంబ స్థాయిలో ప్రవర్తనా మార్పు తీసుకురావడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని వివరించారు. ఈ కార్యక్రమానికి స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు హాజరై సహకరించారు.



# ప్రముఖ అంతర్జాతీయ సంస్థ కాన్సెంట్రిక్స్‌తో యస్.బి.ఐ.టి. అవగాహనా ఒప్పందం

**ఖమ్మం విద్యా విభాగం జనవరి 24, ప్రభాతవార్త:**



అమెరికాలోని కాలిఫోర్నియా కేంద్రంగా నిర్వహించబడుతున్న ప్రముఖ అంతర్జాతీయ ఐ.టి., ఐ.టి, అనుబంధ సేవల సంస్థ కాన్సెంట్రిక్స్ క్యాటలిస్ట్ తో తమ కళాశాల అవగాహనా ఒప్పందం కుదుర్చుకున్నట్లు యస్.బి.ఐ.టి. అటానమస్ కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు శనివారం కళాశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి, విద్యార్థుల సమక్షంలో ఈ అంగీకారానికి వచ్చినట్లు తెలిపారు. హైదరాబాద్ కు దీటుగా ఖమ్మంకు అంతర్జాతీయ సంస్థలను పిలిపించి తమ విద్యార్థులకు ప్రపంచ ఆధునిక, సాంకేతిక పోకడలపై అవగాహనా కలిగించటం అటానమస్ గా తమ భాధ్యత అని గుర్తుచేసారు."క్యాంపస్ టు కార్పోరేట్" అనే అంశంతో నిర్వహించిన సదస్సులో సంస్థ సీనియర్ హెచ్.ఆర్. మేనేజర్ డి. సందీప్ విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తూ ఏఐ వల్ల ఉద్యోగాల కొరత ఏర్పడదని, ఉద్యోగ స్వభావం మాత్రమే మారుతుందని తెలిపారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి మాట్లాడుతూ ఫార్చ్యూన్ 500 కంపెనీలైన అమెజాన్, నెట్‌ఫ్లిక్స్, ఊబర్, ఫ్లిప్ కార్ట్ వంటి సంస్థలే కాకుండా సుమారు 2000 కంపెనీలు క్లయింట్స్ గా కలిగిన కాన్సెంట్రిక్స్ తమ కళాశాలతో ఒప్పందం కుదుర్చుకోవడం హర్షించదగ్గ విషయమని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ చైర్మన్ కె. శ్రీచైతన్య , కళాశాల ప్రిన్సిపల్ జి. రాజ్ కుమార్ ,కాన్సెంట్రిక్స్ క్యాటలిస్ట్ సీనియర్ హెచ్.ఆర్. డి. సంతోష్, కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, ఎ.వి.వి. శివ ప్రసాద్. ఇన్నోవేషన్ భాద్యులు యమ్. మురళీ మోహన్, వివిధ విభాగాల హెచ్ ఒడిలు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు జెర్సీలు అందజేసిన తుళ్లూరి

**అశ్వాపురం, ప్రభాతవార్త జనవరి 24:**

అశ్వాపురం మండల కేంద్రం లో చవిటిగూడెం భిక్షం శ్రీ1 క్రికెట్ క్రీడాకారులకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య చేతులమీదుగా జెర్సీలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జెర్సీల దాత, అశ్వాపురం ఉపసర్పంచ్ తుళ్ళూరు ప్రకాశ్ రావు, పొంగులేటి శీనన్న సైన్యం మండల అధ్యక్షులు ముత్తినేని వాసు, కాంగ్రెస్ మండల నాయకులు వేములపల్లి కృష్ణార్జున్, వలబోజు మురళీకృష్ణ, వార్డు సభ్యులు నూకల లింగయ్య క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



# మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే పాయం

## - పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**పినపాక, ప్రభాతవార్త, జనవరి 24:**

రోడ్ల నిర్మాణంతో రవాణా పినపారహదారుల నిర్మాణం వలన స్థానిక ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులోకి వస్తుందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలో శనివారం ఆయన విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఇ బయ్యారం, ఎల్చిరెడ్డి పల్లి, పాత రెడ్డిపాలెం గ్రామపంచాయతీల్లో పలు సీసీ రోడ్లను నిర్మాణాలకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరంపలు బాధిత కుటుంబాలను ఆయన కలిసి పరామర్శించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు పారాధర్షకంగా అందుతున్నాయని అన్నారు. పార్టీలకు అతీతంగా అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం పని చేస్తోందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రహదారులు కీలకమని, రోడ్లతో విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు మరింత మెరుగుపడతాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం, గ్రామ పంచాయతీల సర్పంచులు, ఉప సర్పంచులు, తహసీల్దార్ గోపాల కృష్ణ, ఎంపీడీవో సంకీర్త్, ఎంపీఓ వెంకటేశ్వరరావు, పిఆర్ ఏఈ వంశీకృష్ణ, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# వెల్లివిరుస్తున్న ఆధ్యాత్మికత

## - మార్మోగుతున్న రామనామం

**అశ్వాపురం, ప్రభాతవార్త జనవరి 24 :**

అశ్వాపురం మండలం లోని ప్రధాన దేవాలయాల్లో భక్తులు వసంత పంచమి నుండి మొదలుపెట్టిన కార్యక్రమాలతో దేవాలయాలు ఆధ్యాత్మికతను సంతరించుకున్నాయి. సమీప భద్రాచలంలో శ్రీ సీతారామచంద్ర స్వామి కల్యాణంలో మరియు స్థానికంగా ప్రధాన రామాలయాల్లో నిర్వహించే సీతారాముల కల్యాణం లో ఉపయోగించే గోటి తలంబ్రాలను తయారు చేసే క్రమంలో స్థానిక దేవాలయాల్లో రామనామం తో మార్మోగుతూ భక్తులు తలంబ్రాలను తయారు చేస్తున్నారు. భక్తులు వారే వరిధాన్యాన్ని సేకరించి భద్రపరిచి వసంత పంచమి నుండి స్థానికంగా ఉండే దేవాలయాల్లో వాటిని తమ గోళ్ళతో ఒలిచి తయారు చేస్తారు. దీనిని గత దశాబ్దాల నాటి సాంప్రదాయం గా పలువురు అభివర్ణిస్తారు. స్థానిక దేవాలయాల్లో భక్తులు రామనామ జపం చేస్తూ ధాన్యాన్ని ఒలిచి వాటిని సీతారామ కళ్యాణం లో తలంబ్రాలుగా వాడుతారు. జగత్ కల్యాణం లా భావించే ఈ సీతారామ కళ్యాణానికి ఉపయోగించే గోటి తలంబ్రాలను తయారు చేసే ప్రక్రియలో మండలంలోని ప్రధాన దేవాలయాలు ఆధ్యాత్మికతను సంతరించుకున్నాయి



# ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న ఇసుక మాఫియా

## - ఇసుక మాఫియాని అరికట్టాలి - పర్యావరణాన్ని కాపాడాలి

## - సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపందా), టిడిపి, బిజెపి నాయకుల డిమాండ్



మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 24: ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే ఇసుక మాఫియాని అరికట్టాలని, పర్యావరణాన్ని కాపాడాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపందా), టిడిపి, బిజెపి నాయకులు ఆర్ మధుసూదన్ రెడ్డి, వట్టం నారాయణ దొర, వై పూర్ణచందర్ రావు, పున్నం బిక్షపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం వారు మణుగూరులో విలేకరులతో మాట్లాడారు. ఇసుక, ఇతర ఖనిజాల అక్రమ తవ్వకాల, అక్రమ సరఫరా పై ఉక్కు పాదం మోపాలని, కఠిన చర్యలు తీసుకోవడం వలన మాత్రమే అక్రమాలను అడ్డుకోగలమని, ప్రభుత్వ ఆదాయం పెంచవచ్చని మార్చి 1న హైదరాబాదులో జరిగిన గనుల శాఖ సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారని, ఇది మంచి విషయమే అయినప్పటికీ క్షేత్రస్థాయిలో పినపాక నియోజకవర్గం లోని మణుగూరు పరిసర ప్రాంతాల్లో ఇసుక దోపిడీకి అవధులు లేకుండా పోయిందన్నారు. సొసైటీల పేరుతో బినామీ కాంట్రాక్టర్లు గోదావరి తీరంలో ఇష్టా రీతిన వ్యవహరిస్తూ, అక్రమ పద్ధతులు అనుసరిస్తూ, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ, సొసైటీ సభ్యులను నష్టపరుస్తూ వారు మాత్రం కోట్లు గడిస్తున్నారు అన్నారు మీరు వాస్తవానికి 3.5 మీటర్ల మేటలనే తీయాలి కానీ హద్దు, పద్దు లేకుండా తీస్తున్నారు అన్నారు. వీరు తవ్వుకోవడం, అమ్ముకోవడం అనే విధ్వంసకర విధానంతో ప్రకృతి విధ్వంసానికి కారణం అవుతున్నారు అని అన్నారు. ఇసుక అక్రమ తోలకాలవల్ల కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాలు అడుగంటిపోయి యాసంగి పంటలకు పెనుముప్పుగా తయారైందన్నారు. మిషన్ భగీరథ లాంటి పథకాలతో త్రాగునీటి అవసరాలు తీర్చుకునేది కూడా గోదావరి జలాల తోటే అన్నారు. మన రాజ్యాంగం లోని 51 వ అధికరణ ప్రకారం నదులు, సరస్సులతోపాటు సహజ పర్యావరణాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత యావత్ ప్రజానీకంపై ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణ చట్టం 1996, పర్యావరణ ప్రభావ అంచనా 2006 నిబంధనల ప్రకారం పర్యావరణ అనుమతులు పొందిన నిర్దేశిత ప్రాంతాల్లోనే ఇసుక తవ్వకాలు జరపాలన్నారు. ఇది సంబంధిత అధికారులకు తెలిసిన పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. ఈ ఇసుక అక్రమ తవ్వకాలను నివారించాలంటే, సహజ వనరులను రక్షించుకోవాలంటే ప్రభుత్వమే ఇసుక తవ్వకాలను జరపాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఇసుక ర్యాంపులు నిర్వహించడం వలన ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతూ, కాంట్రాక్టర్లు కోట్లు గడిస్తున్నారు అన్నారు. పర్యావరణం దెబ్బతింటుందని అన్నారు. ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకొని ఇసుక మాఫియాని అరికట్టాలని, పర్యావరణాన్ని కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకుంటే కలిసి వచ్చే అన్ని పార్టీలను, ప్రజాసంఘాలను అందర్నీ కలుపుకొని ఆందోళన నిర్వహిస్తామని వారు తెలిపారు.

# ఓటు ఆయుధం: ఇన్చార్జి ప్రిన్సిపాల్ వాలియా

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 24:** ప్రజాస్వామ్యంలో ఓటు చాలా కీలకమైన ఆయుధమని మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ వాలియ అన్నారు. జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల మణుగూరు నందు పొలిటికల్ సైన్స్ డిపార్ట్మెంట్ మరియు సోషల్ సైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సెమినార్లో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ ప్రసంగిస్తూ ఓటు ప్రాధాన్యతను వివరించారు. ముఖ్యంగా విద్యార్థులు ఓటు ప్రాధాన్యతన తెలుసుకుని ముఖ్యంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ సైన్స్ ఇంచార్జ్ డాక్టర్ ఎస్ రమేష్ బాబు, అధ్యాపకులు వీణ, డాక్టర్ పి భాస్కరరావు, డాక్టర్ అశోక్ శివ కుమార్, డాక్టర్ సాంబమూర్తి, నాగిరెడ్డి, బూర్గుల సతీష్, సోడే నవీన్ కుమార్, శ్రీ కళ, స్నేహ మరియు అధ్యాపకేతర సిబ్బంది తలక్ ఆరా, నరసింహారావు, సుజాత పాల్గొన్నారు.






# ప్రజా సౌకర్యాలకు పెద్దపీట

## - మొండికుంట సర్పంచ్ మర్రి సంధ్య

## వ్యాపారస్తులతో ప్రత్యేక సమావేశం

**అశ్వాపురం, ప్రభాతవార్త, జనవరి 24:**



మొండికుంట గ్రామపంచాయతీ లో గల మణుగూరు నుండి కొత్తగూడెం వెళ్ళు ప్రధాన రహదారికి ఇరువైపుల ఉన్న దుకాణ యజమానులతో గ్రామపంచాయతీ కార్యాలయంలో మొండికుంట సర్పంచ్ మర్రి సంధ్య అధ్యక్షతన శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మెయిన్ రోడ్డు ప్రక్కన వ్యాపారాలు నిర్వహిస్తున్న హోటల్, బట్టల షాపులు, చికెన్ షాపులు, మోటార్ బైక్ మెకానికులు, ఆటోమొబైల్ షాప్ యజమానులు తదితర వ్యాపారులు పాల్గొన్నారు. డ్రైనేజీ సమస్యలు, వ్యాపార దుకాణాల ముందు ఉన్న అడ్డంకులు తొలగింపు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మర్రి సంధ్య మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని, వ్యాపారస్తులకు గ్రామ పంచాయతీ ద్వారా అందించే సదుపాయాలలో ఏదైనా అసౌకర్యాలు కలిగితే తన దృష్టికి తీసుకు రావాలని, ప్రతి ఒక్కరు గ్రామ పంచాయతీ అనుమతులు తీసుకోవాలని, అన్ని విధాలుగా వ్యాపారస్తులకు పాలకవర్గ సహకారం ఉంటుందని, ప్రధాన రహదారి ప్రక్కన వీధిలైట్ల వ్యవస్థను కూడా ఆధునీకరిస్తామని, అదే క్రమంలో మెయిన్ రోడ్డుపై ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించే ఆక్రమణలను తొలగించేందుకు గ్రామపంచాయతీ వారికి వ్యాపారస్తులు సహకరించాలని తెలిపారు. ప్రజల సౌకర్యం దృష్ట్యా వ్యాపారులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పంచాయతీ కి సహకరించాలన్నారు. ఈ సమావేశంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, ఉప సర్పంచ్ చల్లమల్ల శివ, వార్డు సభ్యులు రావిడి శంభారెడ్డి, తోట చైతన్య, ఆకిటి సిద్ధార్థ రెడ్డీ, కొల్లు మంగమ్మ, గాదె మల్లిఖార్జున్, మాజీ సర్పంచ్ మర్రి మల్లారెడ్డి, పాల్గొన్నారు.



# డిప్యూటీ తహశీల్దార్‌గా రాజేశ్వరరావు

**అశ్వాపురం, ప్రభాతవార్త జనవరి 24:**



అశ్వాపురం మండల తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ గా రాజేశ్వరరావు శనివారం నూతనంగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వారికి తహశీల్దార్ మణిధర్, కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు. డిప్యూటీ తహశీల్దార్ రాజేశ్వరరావు మాట్లాడుతూ గతంలో ఇదే తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించి ప్రస్తుతం డిప్యూటీ తహసీల్దార్ గా రావడం చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు.

# స్థానిక నినాదం.. స్వతంత్ర పోరాటం

## 19వ వార్డు బరిలో సరస తారాబాయి

ఇల్లందు,జనవరి 24, ప్రభాతవార్త:

ఇల్లందు పట్టణ పురపాలక ఎన్నికల్లో 19 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా సరస తారాబాయి పోటీలో ఉంటుందని తెలిపారు. 19వ వార్డు జనరల్ మహిళకు రిజర్వు కావడంతో స్థానికంగా ఉంటున్న తమకే ప్రజలు మద్దతు తెలుపుతున్నట్లు అందుకు బస్తి వాసులందరూ పోటీలో ఉండాలంటూ కోరుతున్నట్లు కౌన్సిలర్ అభ్యర్థి సరస తారాబాయి తెలిపారు. కాంగ్రెస్ బిఆర్ఎస్ అభ్యర్థులు ఇద్దరు వార్డులో ఉంటున్నారని స్థానికంగా లేకపోవడంతో బస్తీ ప్రజలు తమ సమస్యలను తెలిపేందుకు ఇతర




వార్డులకు వెళ్లి ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉంటుందని స్థానికంగా ఉండేవారిని గెలిపించుకుంటాను శనివారం బస్తీలో ఏర్పాటు చేసిన బస్తివాసుల సమావేశంలో ప్రజలు తెలిపారు.

# సంక్షేమ పథకాలే కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తాయి

**- కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి**

**- ఇల్లందులో ఎమ్మెల్యే ప్రచారం**

ఇల్లందు, జనవరి 24, ప్రభాతవార్త:



ప్రజల ఆశీర్వాదాలతో నెలకొన్న ప్రజా ప్రభుత్వంలోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. శనివారం ఇల్లందు మున్సిపల్ పరిధిలోని 11, 14, 16, 17, 19 వార్డులలో రూ. 1.73 కోట్ల నిధులతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేసే అభివృద్ధి వల్లనే ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వ మాదిరిగా మాటలతో కాలయాపన చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి సాధ్యం




కాదని తెలిపారు. అనంతరం ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని 8, 9 వార్డులలో మున్సిపల్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతి ఒక్కరిని కలుస్తూ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రజా ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే ఇల్లందు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తాయని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులైన వారందరికి ఇందిరమ్మ ఇండ్లను మరో మూడు విడతలుగా ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మున్సిపల్ కమిషనర్, మాజీ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, మాజీ వైస్ చైర్మన్లు పులిగళ్ళ మాధవరావు, జానీ పాషా, సీనియర్ నాయకులు మడుగు సాంబమూర్తి, భోళ్ల సూర్యం, మండల రాము, జానీ, సర్పంచులు పాయం స్వాతి, పాయం లలిత, అరేం ప్రియాంక, వల్లాల మంగమ్మ, మాజీ కౌన్సిలర్ పత్తి స్వప్న, నాయకులు గోచికొండ శ్రీదేవి, గాలిపల్లి స్వరూప, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వద్దిరాజు రవిచంద్ర జన్మదిన వేడుకలు

**- ఇల్లందులో బీఆర్ఎస్ నేతల సందడి, సేవా కార్యక్రమాలు**

ఇల్లందు, జనవరి 24, ప్రభాతవార్త:

బిఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ నాయకుడు, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని తెలంగాణ తల్లి సెంటర్ లో బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక సభ్యుడు, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి జన్మదిన కేక్ ను కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఇల్లెందు ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు, బ్రెడ్ లను పంపిణీ చేశారు. అనంతరం జెకె కాలనీలోని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో వద్దిరాజు రవిచంద్ర స్వయంగా వచ్చి జన్మదిన కేక్ ను కట్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి, బానోత్ హరిసింగ్ నాయక్, నాయకులు భూక్యా దళ్ సింగ్ నాయక్, లక్కినేని సురేందర్, సిలివేరు సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు జబ్బార్, మాజీ కౌన్సిలర్లు జెకె



శ్రీనివాస్, కటకం పద్మావతి, కడకంచి పద్మ, తోట లలిత శారదా, పాబోలు స్వాతి, యలమందల వీణ, సామల మాధవి, సంద బిందు, చీమల సుజాత, నాయకులు ఎస్. రంగనాథ్, ఎండి జబ్బార్, శీలం రమేష్ బావ్ సింగ్ నాయక్, అబ్దుల్ నబీ, వీరస్వామి, రవితేజ, మణి కిరణ్, ప్రవీణ్, రమేష్ శ్రీకాంత్, ఉపేందర్, లలిత్ పాసి, రాంలాల్ పాసి, సునీల్, ఇమ్రాన్, పరికపల్లి రవి, లాల్ సింగ్, సుదర్శన్, నెమలి ధనలక్ష్మి ౖ, బీబీ, మదర్బి, నూరి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధికార అండదండలతో అక్రమ కేసుల

**- కొత్త తండా గ్రామంలో అధికార పార్టీ నాయకుల దౌర్జన్యకాండ**

టేకులపల్లి జనవరి 24 ప్రభాతవార్త:

అధికార పార్టీకి చెందిన ఓ వ్యక్తి అధికార బలంతో అక్రమ కేసులు పెట్టించి ఇబ్బందులు గురి చేస్తున్నట్లు సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు రవి రాథోడ్ తెలిపారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధితులతో కలిసి ఆయన మాట్లాడారు. టేకులపల్లి మండలంలోని కొత్తతండా (పీ) గ్రామంలో ఇటీవల జరిగిన కొన్ని సంఘటనల్లో అదే గ్రామ అధికార పార్టీకి చెందిన భూక్య సరిరామ్ పోలీసులతో అన్యాయంగా కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆరోపించారు. గ్రామంలో ఓ కుంటుంబం ఇంటికి వెళ్లి వారిని కొట్టి మరలా వారిపైనే కేసులు పెట్టించినట్లు తెలిపారు. ఓ మహిళ పురుగుల మందు తాగి మరణిస్తే మృతి కారణాలు తెలుసుకోవడానికి పోలీస్ స్టేషన్ కి ఫిర్యాదుకు వెళ్తే వారిపైనే దాడి చేశాడన్నారు. ఓ కుటుంబం పండుగకు ఊరు వస్తే కుటుంబీకుల మద్య చిన్న గొడవ జరిగితే ఇరువురు మధ్య కేసులు పెట్టించి ఇబ్బందులు పెట్టించాడన్నారు. పదో తరగతి విద్యార్థి ఇంటికి వస్తుంటే తన తాతను తిడితే ఎందుకు తిడుతున్నామని పశ్నించినందుకు గాయాలయ్యేలా కొట్టాడు. అధికార బలంతో కేసులు అన్యాయంగా పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు వెల్లడించారు. పోలీసులు కేసులను పూర్తి స్థాయిలో విచారణ చేసి న్యాయం చేయాలని, అధికార పార్టీ చెందిన నాయకులు చెప్పింది విని, తిరిగి తమపైనే కేసులు నమోదు చేస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా న్యాయ్యం జరగడం లేదని, ఆక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు తెలిపారు. బాధితులు భూక్య లక్ష్మీ ౖ, భూక్య బాలాజీ, మాలోత్ చందు, భూక్య భాను ప్రకాష్, భూక్య పద్మ, భూక్య సునీత, బానోత్ కళ్యాణ్, మహేష్, భూక్య గణేష్, భూక్య ఉత్తేజ్, భూక్య రాంచరణ్, భూక్య రాజేష్, భూక్య బాలజీ పాల్గొన్నారు.







ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# ఇల్లందు ఏరియా ఉత్తమ ఉద్యోగులు వీరే...

ఇల్లందు అర్బన్, జనవరి 24, ప్రభాతవార్త:













77వ గణతంత్ర దినోత్సవంను పురస్కరించుకొని సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా నందు ఉత్తమ విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను సింగరేణి యాజమాన్యం ప్రకటించింది. ఈ సందర్భంగా ఉత్తమ అధికారి ఉత్తమ సింగరేణియన్ ఉత్తమ ఉద్యోగులు పురస్కారాలకు ఎంపిక కాబడిన ఉద్యోగులను ఏరియా జనరల్ మేనేజర్ విసం కృష్ణయ్య అభినందనలు తెలియజేశారు.ఏ.జి.శివ ప్రసాద్, (అడిషనల్ మేనేజర్ ) - జె.కె.5.ఓ.సి. (ఏరియా ఉత్తమ అధికారి) గుగులోత్ భవ్ సింగ్ జనరల్ అసిస్టెంట్ కె.ఓ.సి. (ఉత్తమ సింగరేణియన్) వీరిని కొత్తగూడెంలో సంస్థ సి యం.డి కృష్ణ భాస్కర్ గారి చేతుల మీదుగా సన్మాన చేయనున్నారు.పింగళి యుగేందర్ ఏరియా వర్క్ షాప్ (ఉత్తమ ఉద్యోగి)విభానోత్ బాలాజీ కన్వేయర్ ఆపరేటర్, కె.ఓ.సి (ఉత్తమ ఉద్యోగి)అజ్మీరా ఉపేందర్ - జనరల్ అసిస్టెంట్, కె.ఓ.సి2 (ఉత్తమ ఉద్యోగి). ఎలసాని మోనిక - జూనియర్ అసిస్టెంట్ , పర్సనల్ డిపార్ట్ మెంట్ (ఉత్తమ ఉద్యోగిని)తమ ఉద్యోగ పురస్కారానికి ఎంపిక కాబడిన ఉద్యోగులను స్థానిక 24 ఏరియా లోని రన్స్ అండ్ గోల్స్ స్టేడియం నందు నిర్వహించబడే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జి.ఎం విసం కృష్ణయ్య చేతుల మీదుగా సన్మానం చేయబడును. కావున ఉద్యోగులంత వారి కుటుంబ సభ్యులతో హాజరు కాగలరని తెలిపారు.

# యువత రాజకీయాల్లోకి రావాలి

**ఇల్లెందు అర్బన్, జనవరి 24, ప్రభాతవార్త :** చదువుకున్న యువత రాజకీయాల్లోకి రావాలని ఇల్లందు బీసీ జేఏసీ చైర్మన్ దండు రామచందర్ అన్నారు. శనివారం పట్టణంలోని 3,4,5,6,7 వార్డులలో బహుజన చైతన్య యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంఘాల ఇల్లందు జేఏసీ చైర్మన్ దండు రాంచందర్ మాట్లాడుతూ రాజకీయాలలో బి సి ల ప్రాధాన్యత పెరగాలనీ త్వరలోజరుగనున్నమున్సిపల్ ఎన్నికల్లో బి సి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.బి సి లురాజకీయ,ఆర్థికఅసమానతలు ఎదుర్కొంటున్నారని వారందరిని చైతన్య పరిచి సమాజం లో ఉన్నతమైన వ్యక్తులుగా తీర్చి దిద్దటమే లక్ష ్యమని పేర్కొన్నారు.బి సి లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడం లో ప్రభుత్వాలునిరక్ష్యాంగా వ్యవహరిస్తున్న కారణంగా స్తానిక సంస్థల ఎన్నికలలో అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు.పట్టణ ప్రజలు బి సి రిజర్వేషన్ ఉద్యమానికిమద్దతుతెలుపాలని కోరారు. మున్సిపల్ ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో పోటీలోఉండేబిసిఅభ్యర్థులను గెలిపించాలని కోరారు. రాష్ట్ర జనాభాలో సగానికి పైగా బహుజనులు ఉన్నప్పటికీ ఓటు బ్యాంకు గానే ఉండి పోతున్నారని,మనం ఐక్యంగా ఉంటే శాసించే స్థాయికి ఎదుగుతామనిగుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో బాణాల శీను, కోడి రాజేందర్, మామిడి శివ, మునాఫ్, బండి సతీష్, కోర్లపాటి కిరణ్, లక్ష్మణ్, శేషు,విక్కీ, గోపి,పలువురు బి సి రిజర్వేషన్ యాక్షన్ కమిటీ నాయకులు పాల్గొన్నారు.



## పట్టణంలో వ్యాపారస్థుల ఆందోళన

*అశ్వారావుపేట అర్బన్, జనవరి 24 ప్రభాతవార్త:*
పట్టణంలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులతో తీవ్ర ఇక్కట్లు



పడుతున్నామని స్థానిక వ్యాపారులు స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లో శనివారం ఆందోళన చేశారు. సెంట్రల్ లైటింగ్ పనులు నత్తనడకన సాగుతున్న క్రమంలో తీవ్రమైన దుమ్ము, దూళితో ఇబ్బంది పడుతున్నామని పట్టించుకునే వారు లేరంటూ ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. తీవ్రమైన దుమ్ముతో దుకాణాల్లో సరుకులు నాశనమోతుందని గత కొన్ని నెలలుగా మేము ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. వెంటనే రోడ్లు, సెంట్రల్ లైటింగ్ పనులు చేసి మా అవస్థలను తొలగించాలని రింగ్‌రోడ్ సెంటర్‌లో గల దుకాణ దారులు ఆవేదన వ్యక్తం చేశారు.

## మైనార్టీ పాఠశాల, కళాశాలలో ప్రవేశాలకు అడ్మిషన్‌లు ప్రారంభం

### ప్రిన్సిపాల్ సంగీత

*అశ్వారావుపేట రూరల్, జనవరి 24 ప్రభావార్త:*



మండల కేంద్రం అశ్వారావుపేట పట్టణంలో గల మైనార్టీ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో 2026!!27 విద్యా సంవత్సరానికి సంబం ధించి ప్రవేశాలకు అడ్మిషన్‌లు ప్రారంభమయ్యాయని ప్రిన్సిపాల్ సంగీత శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇంటర్ ప్రధమ సంవత్సరంలో బైపిసి, ఎంపిసి ప్రవేశాలకు, పాఠశాలలో 5వ తరగతికి 40సీట్ల చొప్పున అడ్మిషన్‌లు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఇందులో మైనార్టీలకు 30, నాన్ మైనార్టీలకు 10 సీట్లు ఉన్నాయని కావున అడ్మిషన్‌లు పొందగోరే విద్యార్థినిలు ఆధార్‌కార్డు, ఫొటోలతో అశ్వారావుపేట మైనార్టీ పాఠశాలలో సంప్రదించాలని ప్రిన్సిపాల్ కోరారు.

## బిఆరఎస్ గెలుపే లక్ష్యంగాపనిచేయాలి

### జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు

*అశ్వారావుపేట రూరల్, జనవరి 24 ప్రభాతవార్త:*
అశ్వారావుపేటలో జరుగు మున్సిపల్ ఎన్నికల్లో బిఆరఎస్ బిఆరఎస్ పార్టీ గెలుపే లక్ష ్యంగా పనిచేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పేర్కొన్నారు. శనివారం స్థానిక శ్రీ సత్యసాయి కల్యాణ మండపంలో మున్సిపల్ ఎన్నికలపై బిఆరఎస్ పార్టీ సన్నాహక సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో రేగా కాంతారావు మాట్లాడుతూ ఎంతో ప్రతిష్మాత్మకంగా జరిగే మున్సిపల్ ఎన్నికలలో పార్టీ జెండా ఎగరడం ఖాయమని, పార్టీ గెలుపు ప్రతీ ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా పలువురు బిఆరఎస్ పార్టీలో చేరగా వారికి పార్టీ జెండా కప్పి ఆహ్వానించారు. రాజ్యసభ సభ్యురాలు వద్దిరాజు రవిచంద్ర రాజు పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆరఎస్ నాయకులు సున్నం నాగమణి, యుఎస్ ప్రకాషరావు, జల్లిపల్లి శ్రీరామమూర్తి, పట్టణ అధ్యక్షులు సత్యవరపు సంపూర్ణ, చంద్రమోహన్, రమణారావు తదితరులు పాల్గొన్నారు.



## అశ్వారావుపేట కాంప్లెక్సుకు రాష్ట్ర అధికారుల ప్రశంసలు

### విద్యాశాఖ కార్యదర్శిచే కాంప్లెక్సు హెచఎంకు సత్కారం

*అశ్వారావుపేట టౌన్, జనవరి 24 ప్రభాతవార్త:*
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అశ్వారావుపేట కాంప్లెక్సుకు రాష్ట్రవిద్యాశాఖ ప్రశంశలు లభించాయి. శనివారం దేశ వ్యాప్తంగా టిశాట్‌లో ప్రసారం చేస్తున్న ప్రాధమిక అభ్యాస అధ్యయనంపై చర్చావేదికలో పాలొనుటకు కాంప్లెక్సు ప్రధానోపాధ్యాయురాలు పరుచూరి హరిత కు అవకాశం



లభించింది. కాంప్లెక్స్ లో ఉన్నతమైన విద్యా ప్రమాణాలు, కాంప్లెక్స్ లో ఉపాధ్యాయుల హాజరు విద్యార్థుల హాజరు, బాలసాహిత్యంలో కృషి, విద్యా విషయాలను ఆన్లైన్ చేయటం తదితర అంశాలలో మంచి ఫలితాలు సాధించినందుకు గాను రాష్ట్రవ్యాప్తంగా అశ్వారావుపేట కాంప్లెక్సుకు అవకాశం లభించింది. టిశాట్ స్టూడియోలో జరిగిన ఈ లైవ్ కార్యక్రమంలో పాల్గొని కాంప్లెక్సులో నిర్వహిస్తున్న కార్యక్రమాలను గురించి హరిత వివరించారు. సత్ఫలితాలు రావడానికి ఎంఇఓ అందిస్తున్న సహకారం, కాంప్లెక్సులోని ఉపాధ్యాయులు, కాంప్లెక్సు సిఆర్.పి ప్రభాకరాచార్యులు చేస్తున్న కృషిని వివరించారు. విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, డైరెక్టర్ నవీన్ నికోలస్‌లు ఉన్నత ప్రమాణాలు తీసుకురావడానికి కృషి చేస్తున్న కాంప్లెక్సు హెచఎం హరితను ఘనంగా సత్కరించారు. అశ్వారావుపేట కాంప్లెక్సుకు అరుదైన అవకాశం లభించడం పట్ల డి.ఇ.ఓ నాగలక్ష్మి ్మ, జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారులు, యం.ఇ.ఓ పొన్నగంటి ప్రసాదరావు, ఇతర కాంప్లెక్సు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేసారు.

## కృషివాస్ యాప్ రైతులకు ఒక డిజిటల్ రక్షణ కవచం

### జిల్లా కలెక్టర్ జితేష్‌వి పాటిల్

*దమ్మపేట, జనవరి 24 ప్రభాతవార్త:*
కృషి వాస్ యాప్ రైతులకు ఒక డిజిటల్ రక్షణ కవచంలా మారుతుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేస్‌వి పాటిల్ పేర్కొన్నారు. దమ్మపేట మండలాన్ని రాష్ట్రంలోనే తొలిసారిగా పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన క్రమంలో శనివారం మండల పరిధిలోని మల్కారం గ్రామంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని యాప్ పనితీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులకు వేదికగా దమ్మపేట మండలం నిలవబోతుందని వ్యాఖ్యానించారు. ప్రతి రైతు ఈ యాప్ తో జియో టాగింగ్ చేయడం వల్ల పంట ఎదుగుదల తెగుళ్ల వ్యాప్తిని ఇంటి నుంచే పర్య వేక్షి ంచుకోవచ్చునని అన్నారు. కృషి వాస్ యాప్ ద్వారా సాగుభూములను అనుసంధానం చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ నేపద్యంలో పంటకు చీడపీడలు ఆశించక ముందే ఈ యాప్ రైతులకు సమాచారం అందిస్తుందని ఎక్కడైతే తెగులు ఉందో అక్కడ మాత్రమే మందులు చల్లడం వల్ల మందుల ఖర్చు భారీగా తగ్గుతుందని, పొలం వెళ్లకుండానే స్మార్ట్‌ఫోన్ ద్వారా పంట ఆరోగ్యాన్ని తెలుసుకోవచ్చని ఇక్కడ ఫలితాలు ఆధారంగా ఈ ప్రాజెక్టును రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారులు శాస్త్రవేత్తలు మండల వ్యవసాయ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.






## తాటి ఇంట రేగ, మెచ్చా తేనేటి విందు

*దమ్మపేట రూరల్ జనవరి 24 ప్రభాతవార్త :*
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రేగా కాంతారావు,



అశ్వరావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరావులు మండల కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు నివాసంలో తేనేటి విందును ఆరగించారు. ఈ సందర్భంగాబిఅశ్వరావుపేట కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో ప్రత్యర్థుల రాజకీయ ఎత్తుగడలు విజయ అవకాశాలపై జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, మెచ్చ నాగేశ్వరావు తాటి వెంకటేశ్వర్లు కలిసి సుదీర్ఘంగా చర్చించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దొడ్డ రమేష్ ,స్థానిక నాయకులు దారా యుగంధర్, యార్లగడ్డ శ్రీను తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ బాలిక దినోత్సవ వేడుకలు

*దమ్మపేట రూరల్ జనవరి 24 ప్రభాతవార్త :*
దమ్మపేట పీఎం శ్రీ ఉన్నత పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవ



వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థును లకు వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖన పోటీలను నిర్వహించారు. బాలికలు వివిధ వేషాధారణలతో అలరించారు. బాల్య వివాహాల నిర్మూలన పై నిర్వహించిన చర్చా వేదికలో బాలికలు తమ గళాన్ని వినిపించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి మాట్లాడుతూ బాలికలు ఉన్నత చదువులు చదివి సమాజానికి, ప్రజలకు సేవ చేయాలని కోరారు. అన్ని రంగాలలో రాణించాలని ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో బాలికలు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన గురుకుల ప్రవేశానికి ప్రవేశ పరీక్ష

### ప్రిన్సిపాల్ వీరాస్వామి

*దమ్మపేట, జనవరి 24 ప్రభాతవార్త:*
తెలంగాణ గురుకులాల ఉమ్మడి ప్రవేశ పరీక్ష 2026!!27 ద్వారా ప్రవేశాలకు ఆహ్వానిస్తున్నట్లు దమ్మపేట గిరిజన గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పి వీరాస్వామి తెలిపారు. శనివారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ గురుకులాల్లో 5వ తరగతిలో కొత్తగా అడ్మిషన్‌ల కొరకు,



6,7,8,9 తరగతులలో మిగిలిన సీట్ల భర్తీ కోసం ప్రవేశ పరీక్ష నిర్వహించబడునని ఈ ప్రవేశ పరీక్షకు హాజరయ్యే విధ్యార్థులు బోనఫైడ్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, కుల ద వీకరణ సర్టిఫికెట్, ఆదాయ సర్టిఫికెట్, ఫొటో, విద్యార్థి సంతకంతో ద వపత్రాలను సమర్పించాల్సి ఉందని అన్నారు. కావున అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# బి ఆర్ ఎస్ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా కట్టా స్వరూప రాణి ఖరారు

**మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్పష్టత ఇచ్చినట్లు సమాచారం**

**ఐదో వార్డులో బిఆర్ఎస్ లొల్లి**

*వైరా టౌన్ జనవరి 24 (ప్రభాతవార్త)*

వైరా మున్సిపాలిటీ ఎన్నికల్లో సమీపిస్తుండటంతో వైరా బి ఆర్ ఎస్ పార్టీలో విచిత్ర పరిస్థితి నెలకొంది. వైరా బి ఆర్ ఎస్ టిక్కెట్ల కోసం పోటీ నెలకొంది వైరా లోని 5వ వార్డుకు చెందిన మాజీ కౌన్సిలర్ తమకు మరల సిట్టింగ్ సీటు కేటాయించాలని పట్టు పట్టడంతో బిఆర్ఎస్ నాయకులు తలలు పట్టుకుంటున్నారు. కొన్ని వార్డులలో నిన్నగాక మొన్న గోడ దూకి వచ్చిన వారికి టిక్కెట్లు కేటాయిస్తే ఊరుకునేది లేదని పార్టీని వీడతామని కొంతమంది కార్యకర్తలు సన్నాహక సమావేశంలో నాయకులకు స్పష్టం చేసినట్టు తెలుస్తోంది. కొన్ని వార్డులలో కొంతమంది ఆశలు ఆకాంక్షలు నెరవేర్చుకునే పరిస్థితి అల్లంత దూరాన వార్డుల్లో కనిపిస్తుండటం ఆ వార్డుల్లో పోటీ చేసేందుకు అవకాశం వస్తుందా రాదా అని సందేహం వ్యక్తం చేస్తున్నారు. జనరల్ మహిళ అయిన వార్డులలో కొంతమంది బీఆర్ఎస్ నాయకులు తమ జీవిత భాగస్వామి లను ఆ స్థానంలో కూర్చోబెట్టి పదవిని అనుభవించాలని చివరి ఆశలతో కలలగంటున్నారు. ఆ కలలో సహకారం చేసుకునేందుకు ఎవరి వంతు ప్రయత్నాలు వారు చేస్తున్నారు ఇదిలా ఉండగా వ్యూహాత్మకంగా బి ఆర్ఎస్ పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తూ చైర్మన్ అభ్యర్థినిగా మాజీ ఎంపీపీ కట్టా కృష్ణార్జునరావు సతీమణి కట్టా స్వరూప రాణిని ఈ 5వ వార్డు నుంచి నిలబెట్టాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు నిర్ణయించినట్లు తెలుస్తోంది. పది సంవత్సరాలుగా రాజకీయాల్లో ఉంటూ అనేక వడుదుడుకులు ఎదుర్కొని ఉన్నానని 5 వార్డు అభివృద్ధి కోసం ఎంతో కృషి చేసిన నాకు టికెట్ కేటాయించాలని మాజీ కౌన్సిలర్ డిమాండ్ చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఒకసారి అవకాశం ఇచ్చామని మరల అక్కడి నుండి పోటీ చేయడానికి పార్టీ విముఖత చూపినట్లు తెలుస్తోంది. ఎవరైనా పార్టీ నిర్ణయాన్ని కట్టుబడి ఉండాల్సిందేనని కట్టుబడాల్సిందేనని నాయకులు చెప్పినట్లు తెలుస్తోంది .ఇది ఇలా ఉండగా ఇప్పటికే ఆ పార్టీ మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశాన్ని కూడా పూర్తి చేసింది మున్సిపాలిటీ ఎన్నికల్లో సిపిఎం పార్టీ కాంగ్రెస్తో పొత్తు పెట్టుకోకుండా నిలువరించడంలో బిఆర్ఎస్ పార్టీ సక్సెస్ అయ్యింది. ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీ నాయకులు అంతర్గతంగా తమ పార్టీ చైర్మన్ అభ్యర్థిని కూడా ఖరారు చేసుకున్నట్లు తెలుస్తోంది వైరా మాజీ ఎంపీపీ బి ఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కట్టా కృష్ణార్జునరావు సతీమణి స్వరూప రాణి,చైర్మన్ అభ్యర్థిగా ఖరారు అయినట్లు సమాచారం ఈ మేరకు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ ఒక స్పష్టతతో ఉన్నట్లు తెలుస్తోంది. టిఆర్ఎస్ సిపిఎం పార్టీల పొత్తు కూడా ఖరారు అయినట్లు తెలుస్తోంది శుక్రవారం సాయంత్రం వైరాలోని బోడెపుడి భవన్లో సిపిఎం రాష్ట్ర జిల్లా నాయకులు మున్సిపాలిటీలోని నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వైరా మున్సిపాలిటీలో బి ఆర్ ఎస్ తో పొత్తు పెట్టుకుంటున్నారని తెలుస్తోంది. ఆరు వార్డులతోపాటు వైస్ చైర్మన్ తీసుకోవాలని సిపిఎం నిర్ణయించినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే బీఆర్ఎస్ సీపీఎంకు నాలుగు లేదా ఐదు వార్డుల్లో పాటు వైస్ చైర్మన్ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు బి ఆర్ఎస్ కాంగ్రెస్లోని అసంతృప్తిని వైపు చూస్తోంది కాంగ్రెస్ గ్రూపు రాజకీయాల వల్ల వార్డు టిక్కెట్ రాని అసంతృప్తులను తమ వైపు తిప్పుకోవాలని బిఆర్ఎస్ ఎత్తుగడలు వేస్తోంది. ఇది ఇలా ఉండగా బి ఆర్ఎస్ పార్టీలోనే కొంతమందికి సిపిఎం పార్టీతో పొత్తు కు అంగికరించటం లేదని తెలుస్తోంది. ఆశావాహులకు బిఆర్ఎస్ పార్టీ టిక్కెట్లు ఎలా కేటాయిస్తుందో చూడాలి మరి.?



# క్రాంతి కళాశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం:

*వైరా టౌన్ జనవరి 24 (ప్రభాతవార్త)*

క్రాంతి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యా సంస్థల కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ మాట్లాడుతూ, భారతీయ ఎన్నికల సంఘాన్ని 1950లో ఏర్పాటు చేశారని ఆ తరువాత 2011 జనవరి 25 నుండి జాతీయ ఓట్ల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రతి పౌరుడి ముఖ్యమైన బాధ్యత అని ఓటు ద్వారా మనం అర్హులైన నిజాయితీగల ప్రజా ప్రతినిధులను ఎన్నుకుంటాము. ఆ రకంగా దేశ భవిష్యత్తును నిర్మించుకోవచ్చు. యువత ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని నిజాయితీగల ప్రజా ప్రతినిధులు ఎన్నుకోవాలి. " నా ఓటు నా హక్కు" అనే భావనతో ప్రతి ఎన్నికల్లో పాల్గొనాలి. ఓటు వేయడం కేవలం హక్కు మాత్రమే కాకుండా అది దేశ అభివృద్ధికి మన వంతు బాధ్యత అని అభిప్రాయపడ్డారు. అనంతరం ఎన్ ఎస్ ఎస్ పి ఓ లింగారావు విద్యార్థుల చేత ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో విద్య సంస్థల డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత, ప్రిన్సిపల్ కృష్ణారావు, మజీద్, వేణు, చైతన్య అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# అభివృద్ధి చేశాం అండగా ఉంటాం ఆశీర్వదించండి

**మున్సిపాలిటీలో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే**

*వైరా టౌన్ జనవరి 24 (ప్రభాతవార్త)*

వైరా మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డు ఏడూ ఎనిమిది తొమ్మిది వార్డులలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్, జిల్లా పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, మాజీ జిల్లా పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మున్సిపాలిటీ ముఖ్య నాయకులు కార్యకర్తలతో కలిసి విస్తృతంగా పర్యటించారు. ముందుగా దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ద్వారకా నగర్ నుండి వీధి వీధి తిరుగుతూ మున్సిపాలిటీ పరిధిలోని వార్డులలో ఉన్న ప్రధాన సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వార్డులలో ఉన్న చిన్న చిన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో అప్పటికప్పుడు అధికారులకు తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆదేశించారు. నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. వార్డులలో వృద్ధులకు వికలాంగులకు పెన్షన్ వస్తున్నాయా రావడం లేదా అని ఆరా తీసి వృద్ధులతో మాట్లాడి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ఇందిరమ్మ ఇండ్లు ఉచిత కరెంటు ఉచిత బస్సు సౌకర్యాలు కల్పిస్తూ గతంలో ఎన్నడూ లేనివిధంగా వైరా మునిసిపాలిటీలో సుమారు 70 కోట్ల రూపాయల నిధుల మంజూరు తో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన కూడా చేశామని త్వరలోనే ఆ పనులు పూర్తి చేస్తామని. అలాగే మధిర రోడ్డు నుండి తల్లాడవైపు నూతనంగా మరో రోడ్డు నిర్మాణాన్ని చేపడతామని మున్సిపాలిటీలో షాపింగ్ కాంప్లెక్స్ లో నిర్మాణం కూడా చేపట్టి మున్సిపాలిటీని అభివృద్ధి చేసే దిశగా అడుగులు వేస్తున్నామని .రింగ్రోడ్డు సెంటర్ నుండి రిజర్వాయర్ వైపు వెళ్లే మార్గానికి సిసి రోడ్డు నిర్మాణం పూర్తి చేసి సెంట్రల్ లైటింగ్ కూడా ఏర్పాటు చేశామని. సైడ్ డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరిచే విధంగా డ్రైనేజీలు నిర్మాణాన్ని కూడా నిధులు మంజూరు చేశామని. ఆయన వార్డులోని ప్రజలతో మాట్లాడి అనేక సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి అభివృద్ధి చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ఎల్లవేళల అండగా ఉండాలని రానున్న మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన ప్రచారం చేశారు. మాటూరు పేట బ్రాహ్మణపల్లి వార్డులలో మహిళలు తమకు ఇందిరమ్మ చీరలు కావాలని అడగడంతో వెంటనే ఫోన్లో ఉన్నతాధికారులతో మాట్లాడి రెండు మూడు రోజులలో ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బ్రాహ్మణపల్లి లో నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులు పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడి స్లాబ్ పనులు చేస్తున్న కూలీలతో కలిసి ఎమ్మెల్యే పని చేయడం లబ్ధిదారుడి ఆనందానికి అవధులు లేకుండా పోయింది. స్వయంగా తమ ఇంటి వద్దకు వచ్చి ఎమ్మెల్యే పని చేయడం సంతోషంగా ఉందని ఇలాంటి ఎమ్మెల్యే ని ఇంతవరకు చూడలేదని లబ్ధిదారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, మాజీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర మార్కెఫడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్. పీసీసీ కార్యదర్శి కట్ల రంగారావు. మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ల గంగారావు, పట్టణ అధ్యక్షుడు ఏదునూరి సీతారాములు, మండల అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి,మున్సిపల్ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్.పనితి సైదులు,. పనితి శ్రీను. పమ్మి అశోక్. పొదిల హరినాథ్. ధర్నా రాజశేఖర్, మిట్టపల్లి నాగి, కొప్పురావూరి శబరి, మిట్టపల్లి శ్రీనివాసరావు, ఎడ్లపల్లి వీరయ్య, పెద్దప్రోలు లక్ష్మయ్య కన్నెగంటి నాగేష్,.షేక్ అన్వర్, బత్తుల శ్రీను, వేముల రత్నాకర్. గుత్తికొండ వీరబాబు. గుడిమళ్ళ రత్తయ్య. గుడిమల్ల భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.






# ప్రాథమిక పాఠశాలలోని 80 మంది విద్యార్థిని విద్యార్థులకు టీ షర్ట్స్ పంపిణీ అభినందనీయం

**వైరా మండల విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు**

*వైరా రూరల్ శనివారం 24 ప్రభాతవార్త*

మహబూబాబాద్ వాస్తవ్యులు ఉపేందర్, రమేష్, అశోక్, అంజద్, యాదగిరి సహకారంతో 18 వేల రూపాయలతో వైరా మండలం గన్నవరం ప్రాథమిక ..పాఠశాలలోని 80 మంది విద్యార్థినీ విద్యార్థులకు టీ షర్ట్స్



పంపిణీ చేయడం నిజంగా అభినందనీయమని వైరా మండల విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు తెలియజేశారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.లత మేడం పాఠశాలకు గత సంవత్సరం ఇదే మిత్రుల సహకారంతో విద్యార్థులకు షూస్ అందించి పాఠశాల అభివృద్ధిలో విశేషమైన కృషిచేశాని,పాఠశాలలో విద్యార్థుల ఎన్రోల్మెంట్ పెరుగుదల గత సంవత్సరానికి ఈ సంవత్సరానికి చాలా తేడా కనిపించిందనితెలిపారుపాఠశాలలోని విద్యార్థులు విద్యా ప్రమాణాలలో ముందు వరుసలో ఉన్నారని హెచ్ఎం, స్టాఫ్ ని అభినందించారు.ఈకార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు డి.సత్యనారాయణ, గన్నవరం హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు చావా శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ ఏసు, ఎంపిపిసి చైర్మన్ వజ్రమ్మ గారు, పాఠశాల స్టాఫ్ శ్రీహరి, చంద్రశేఖర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో కూలీగా మారిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్.

*.వైరా టౌన్ జనవరి 24 (ప్రభాతవార్త)*

వైరా మున్సిపాలిటీ పరిధిలో పలు వార్డుల్లో విస్తృతంగా పర్యటించి నేరుగా ప్రజల దగ్గరికి వెళ్లి సమస్యలు తెలుసుకుంటున్న శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్. ఈ సందర్భంగా వైరా మున్సిపాలిటీ ఏడో వార్డ్ నందు ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం జరుగుతుంటే అక్కడున్న కూలీలను ఇంటి యజమానిని అడిగి ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో ఉన్న లోపాలను అడిగి తెలుసుకున్నారు. దాంట్లో భాగంగా వారు మాకు చాలా చక్కగా ఉంది ఇట్లాంటి స్కీమ్ పెట్టడం మా అదృష్టమని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా అక్కడ కూలీలతో కలిసి బొచ్చ మోసి కూలీగా మారిన శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# కల్లూరు మున్సిపాలిటీలో ఎమ్మెల్యే మట్టా దంపతుల సుడిగాలి పర్యటన

**- సుమారు రూ. 6.40 కోట్ల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**

**కల్లూరు, జనవరి 24, ప్రభాతవార్త:**

సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ శనివారం కల్లూరు మున్సిపాలిటీలో 9,11,13,15,1,2,7,8, 3,4 వార్డుల్లో సుడిగాలి పర్యటన చేసి సుమారు రూ. 6.40 కోట్ల నిధులతో పడమర లోకవరం, పుల్లయ్య బంజర రోడ్, బొడ్డు రాయి బజార్, కప్పలబందం రోడ్, బాలాజీ స్కూల్ ఎదురుగ, కప్పలబంధం గ్రామం లో మెయిన్ రోడ్ నందు, కప్పలబంధం గ్రామంలో ఎస్సి కాలనీలో, హనుమ తండా గ్రామం, కిష్టయ్య బంజార్ గ్రామం లో, ఖాన్ ఖాన్ పేట రావి చెట్టు బంజర్, తిరువూరు రోడ్, మీ సేవా రోడ్ లో నూతన సీసీ రోడ్లు కు, డ్రైనిజీ పనులకు, అభివృద్ధి



పనులకు శంకుస్థాపన లు చేశారు. ఈ సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధి కీ సహకరిస్తున్న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్య మంత్రి బట్టికి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి, తుమ్మల నాగేశ్వరరావులకు ప్రజలుఅందరి తరపున ధన్యవాదములు తెలిపారు.

# మేము మీ ఇంటి బిడ్డలం.. నిత్యం ప్రజల్లో ఉంటాం..

**- విజయ్ రావు కాఫీ షాప్‌లో "టీ" తాగిన ఎమ్మెల్యే మట్టా దంపతులు**

**కల్లూరు, జనవరి 24, ప్రభాతవార్త:**

మేము మీ ఇంటి బిడ్డలం.. నిత్యం ప్రజల్లో ఉంటాం.. అని సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ అన్నారు. శనివారం కల్లూరు మున్సిపాలిటీలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న వారు కల్లూరు పట్టణ ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, మహిళలు, యువత, కాంగ్రెస్ కార్యకర్తల తో కలిసి విజయ్ రావు కాఫీ షాప్ లో "టీ " తాగారు. సామాన్య వ్యక్తులు గా షాప్ లో అందరితో సరదాగా మాట్లాడుతూ కలిసి



మెలిసి వారితో సరదాగా గడిపారు. ఈ సందర్భంగా అక్కడ వున్న కల్లూరు పట్టణ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నూతన కల్లూరు మున్సిపాలిటీని కాంగ్రెస్ పార్టీ కీ అందించాలని ప్రజలను కోరారు. మీ కష్ట సుఖాల్లో తోడుగా వుంటూ, కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రజలకు అందిస్తూ ఈ సత్తుపల్లి నియోజకవర్గం ను, సత్తుపల్లి, కల్లూరు మున్సిపాలిటీని అభివృద్ధి చేసుకుందాం అని అన్నారు. కాఫీ షాప్ లో దయానంద్ స్వయంగా టి కాశారు. కల్లూరు పట్టణం లో వారు అందరితో సరదాగా గడుపుతు హంగామా చేశారు.

# పివికే5 నూతన పిట్ కార్యదర్శిగా భుక్య రమేష్

**రుద్రంపూర్, జనవరి 24 ప్రభాతవార్త:**



కొత్తగూడెం ఏరియా పివికే5 లో శనివారం ఉదయం ఏరియా బ్రాంచ్ కార్యదర్శి వి.మల్లికార్జున్ రావు ఆధ్వర్యంలో నూతన పిట్ కార్యదర్శి భుక్య రమేష్ నీ గని అధికారికి పరిచయం చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారం లో పిట్ కమిటీలు ముఖ్యపాత్ర పోషిస్తాయి అని ఉత్పత్తి ఉత్పాదక సజావుగా జరగడానికి కార్మిక సంఘ నాయకులు ముఖ్యపాత్ర పోషిస్తారని ఈ సందర్భంగా నాయకులు మల్లికార్జున్ తెలిపారు. పివికే5 నూతన పిట్ కార్యదర్శి భుక్య రమేష్ కు ఈ సందర్భంగా గని కార్మికులు శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా పివికే5 లో గుర్తింపు సంఘం ఎఐటియుసి పిట్ కమిటీ ఆధ్వర్యంలో కార్మిక సమస్యలు యాజమాన్యం తో నిరంతరం చర్చిస్తూ పరిష్కరిస్తాం అని తెలిపారు. రమేష్ మాట్లాడుతూ... ఎఐటియుసి అగ్ర నాయకత్వానికి,బ్రాంచ్ నాయకులకు పేరు పేరున



కృతజ్ఞతలు తెలుపుతూ కార్మిక సమస్యల విషయంలో రాజి లేకుండ పోరాడుతానని మేనేజ్మెంట్ మరియు యూనియన్ నాయకుల సహకారంతో కార్మికుల సమస్యలు ఏమి ఉన్నాగాని త్వరితగతిన పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం గని మేనేజర్ కి పిట్ కార్యదర్శి నియామక పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి వి.మల్లికార్జున్ రావు,సహాయ కార్యదర్శి గట్టయ్య,వైస్ ప్రెసిడెంట్ కత్తెర్ల రాములు,ఆఫీస్ బ్యారర్స్,సందబోయిన శ్రీనివాస్, హుమాయూన్, నాయకులు రామచందర్, సందీప్, సుమన్ కోటేశ్వరరావు సురేందర్ రెడ్డి,తాతిదారులు పాల్గొన్నారు.

# వ్యాపారులు ట్రాఫిక్ కి ఇబ్బందులు కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం

**- మణుగూరు సిఐ పాటి నాగబాబు**

**- రోడ్లను, డ్రైన్స్‌ను ఆక్రమిస్తే వారిపై చర్యలు**

**- మణుగూరు మున్సిపల్ కమిషనర్ ప్రసాద్**

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 24 :**






మణుగూరు పట్టణంలోని ఛాంబర్ ఆఫ్ కామర్స్ భవనం లో శనివారం రోడ్ల ఆక్రమణలు, కూరగాయల పాట కొట్లు, రోడ్డు పై వ్యాపారుల తాత్కాలిక ఆక్రమణల వల్ల కలుగుతున్న ట్రాఫిక్ ఇబ్బందుల గురించి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మణుగూరు సీఐ పాటి నాగబాబు మాట్లాడుతూ వ్యాపారులకు పలు సూచనలు చేస్తూ ట్రాఫిక్ కి ఇబ్బంది కలిగించకుండా వ్యాపారంనిర్వహించుకోవాలని,లేని యెడల చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం పై ఆంక్షలు,చెత్త సేకరణలో పౌరుల బాధ్యత, ట్రేడ్ లైసెన్స్ ల ఆవశ్యకతను వివరించగా టౌన్ ప్లానింగ్ అధికారులు ఇటికాల భాస్కర్, షైనీ, మడకం మధు లు రోడ్లను, డ్రైన్స్ ను ఆక్రమించటం వలను వచ్చిన ఇబ్బందుల గురించి వివరించి అతిక్రమించిన వారికి జరిమానాతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అన్నారు. ఈ సమావేశంలో లో చాంబర్ ఆఫ్ కామర్స్, వెజిటేబుల్ మార్కెట్ ల బాధ్యులు,వివిధ వ్యాపార సంఘాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

**టేకులపల్లి జనవరి 24 ప్రభాతవార్త :** టేకులపల్లి మండలం కేంద్రంలోని గ్రంథాలయ భవనాన్ని సందర్శించిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య గ్రంథాలయ భవనం శిథిలావస్థలో చేరడంతో నూతన భవనాన్ని జిల్లా కలెక్టర్ తో సాంక్షన్ చేపిస్తామని హామీ ఇచ్చారు గ్రంథాలయానికి బీరువా వితరణ చేసిన సంజయ్ నాయక్ ని అభినందించారు






# సత్తుపల్లి డిపోలో ఘనంగా డ్రైవర్స్ డే వేడుకలు....

**సత్తుపల్లి జనవరి 24 ప్రభాతవార్త:**



డ్రైవర్స్ డే సందర్భంగా సత్తుపల్లి డిపోలో డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో శనివారం డ్రైవర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ డ్రైవర్లు అప్రమత్తతో వ్యవహరిస్తూ ప్రమాదాల నివారణకు కృషి చేయాలని అన్నారు. ఏకాగ్రతతో డ్రైవింగ్ చేయడం వలన ప్రమాదాలు పూర్తిగా నివారించవచ్చునని ఆయన ఈ సందర్భంగా అన్నారు. సెల్ఫోన్ డ్రైవింగ్ చేయకూడదు అని మద్యం సేవించి వాహనం నడపడం నేరమని తెలిపారు. ఉదయం 5 గంటల నుండి సత్తుపల్లి డిపోలో ప్రతి ఒక్క డ్రైవర్కు గులాబీ పూలు అందజేసి డ్రైవర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రయాణికుల పట్ల మర్యాదగా ప్రవర్తిస్తూ ఆదాయానికి కృషి చేయాలని రోడ్డు ప్రమాదాల నివారణలో డ్రైవర్ల పాత్ర చాలా ముఖ్యమని డి ఎం అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పి ప్రవీణ్ కుమార్, అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ సిలువేరు.సాహితి ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ ఆధ్వర్యంలో 30 నుండి సీఎం కప్ క్రీడా పోటీలు...

**సత్తుపల్లి జనవరి 24 ప్రభాతవార్త :** యువత యువకుల్లో క్రీడల పట్ల



కలిగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయటానికి ప్రభుత్వం సీఎం కప్పు క్రీడ పోటీలు నిర్వహించ తలపెట్టినట్లు మున్సిపల్ కమిషనర్ కె నరసింహన్ శనివారం పత్రికలకు తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని రెండవ ఎడిషన్ ముఖ్యమంత్రి కప్పు 2025 క్రీడా పోటీలు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల సత్తుపల్లి నందు ఈనాల 30వ తేదీ నుండి 31వ తేదీ వరకు రెండు రోజులు పాటు క్రీడలో నిర్వహించ తలపెట్టినట్లు ఆయన తెలిపారు. ఆటల పోటీలు అథ్లెటిక్స్, రన్నింగ్, త్రో ,జంపింగ్, ఫుట్బాల్, కబడ్డీ, కోకో, వాలీబాల్, యోగ,చేస్ ,కరాటే, లాంటి క్రీడల్లో పాల్గొనదలచిన వారు ఈనెల 29 సాయంత్రం 6 గంటల లోపు ప్రభుత్వ ఆన్లైన్ లింకు ద్వారా నమోదు చేసుకోవాలని కమిషనర్ నరసింహన్ కోరుతున్నారు.

# బాలికలు ఆత్మవిశ్వాసం కలిగి ఉండాలి: ఎంఈఓ నాగయ్య

**పినపాక,ప్రభాతవార్త,జనవరి 24:** మండల పరిధిలోనిఇ బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ బాలిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి నాగయ్య హాజరై మాట్లాడుతూ బాలికల విద్య ప్రాధాన్యత, మహిళా సాధికారతపై ఆయన అవగాహన కల్పించారు.బాలికలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, క్రమశిక్షణతో కలిగిన విద్యతోనే సమాజంలో ఉన్నత స్థానాలను సాధించవచ్చని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ప్రజా చైతన్య దీపిక వార్త

### ఏఎంసీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడి

__*నేలకొండపల్లి, జనవరి 24 ప్రభాతవార్త:*__

ప్రజా సమస్యల పరిష్కార చైతన్య దీపిక ఖివార్తఖి పత్రిక అని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడించారు. వార్త జాతీయ దినపత్రిక 2026 నూతన



సంవత్సర క్యాలెండర్ ను శనివారం నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కార్యాలయం నందు ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు మాట్లాడుతూ ప్రజలలో సామాజిక, రాజకీయ, ఆర్థిక సమస్యలపై అవగాహన కల్పించడంలో ఖివార్తఖి దినపత్రికకు ప్రత్యేక స్థానం ఉందని ఆయన చెప్పారు. కచ్చితత్వం, నిజాయితీకి నిలువెత్తు రూపమైన ఖివార్తఖి దినపత్రిక మరిన్ని మంచి కథనాలతో అగ్రస్థానంలో నిలవాలని ఆయన ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి అజ్మీర పంతులు, సూపర్ వైజర్ జి. భాస్కరరావు, జేఎంఎస్ పవన్ కుమార్, సిబ్బంది పద్మ, వసంత్, ఆర్. సత్యనారాయణ సింగ్, పైనంపల్లి పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు నల్లాని మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి బోరు బావి స్థలంను మహిళా సమాఖ్య కు కేటాయించడాన్ని వెంటనే విరమించుకోవాలి

__*నేలకొండపల్లి, జనవరి 24 ప్రభాతవార్త:*__

నేలకొండపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీ లోని మంచినీటి బోరు బావి కోసం కేటాయించిన స్థలంను మహిళా సమాఖ్య కు కేటాయించడాన్ని గ్రామ పంచాయతీ పాలకవర్గం వెంటనే ఉపసంహరించుకోవాలని స్థానిక ఎస్సీ కాలనీ ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ మేరకు నేలకొండపల్లి ఎస్సీ



కాలనీకి చెందిన పగిడికత్తుల రామదాస్ ఆధ్వర్యంలో కాలనీ వాసుల ప్రతినిధి బృందం శనివారం స్థానిక మండల తహసిల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లును కలిసి వినతి పత్రం అందజేశారు. అలాగే, స్థానిక గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస కుమార్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. నేలకొండపల్లి గ్రామ పంచాయతీ లోని ఎస్సీ కాలనీలో గల మంచినీటి బోరు బావికి కేటాయించిన స్థలమును ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, అంగన్వాడి విద్యార్థులు ఆట స్థలంగా ఉపయోగించుకుంటున్నారని చెప్పారు. ఈ స్థలము మహిళా సమాఖ్యకు కేటాయించడం వలన మంచినీటి బోరుబావి వేసేందుకు స్థలం లేకుండా పోవడమే కాక, ప్రభుత్వ పాఠశాల అంగన్వాడీ విద్యార్థులకు ఆట స్థలం లేకుండా పోతుందని వారు చెప్పారు. అంతే కాకుండా కోట మైసమ్మ తల్లి గుడికి వెళ్లడానికి దారి లేకుండా పోతుందని వారు చెప్పారు. ఇప్పటికైనా నేలకొండపల్లి గ్రామ పంచాయతీ పాలకవర్గం ఇక్కడి స్థలాన్ని మహిళా సమాఖ్య కు కేటాయించడాన్ని వెంటనే విరమించుకోవాలని వారు కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎస్సీ కాలనీ ప్రతినిధులు పగిడికత్తుల సత్యం, పకిడికత్తుల సాలయ్య, చామలేటి శీను, వెంకన్న, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ భక్త రామదాసును ఆదర్శంగా తీసుకోవాలి

### జగ్గయ్యపేట శాసనసభ్యుడు శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య ) వెల్లడి

__*నేలకొండపల్లి, జనవరి 24 ప్రభాతవార్త :*__

ప్రతి ఒక్కరూ భక్త రామదాసు ఆదర్శంగా తీసుకొని భక్తి భావంతో సమాజానికి సేవ చేయాలని జగ్గయ్యపేట శాసనసభ్యుడు శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య ) వెల్లడించారు. శనివారం రాత్రి నేలకొండపల్లి లోని భక్త రామదాసు ధ్యాన మందిరం నందు జరుగుతున్న భక్త రామదాసు జయంతి ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. తొలుత ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ కు భక్త రామదాసు విద్వత్ కళాపీఠం ప్రతినిధులు, భక్తులు ఘనంగా స్వాగతం పలికారు. భక్త రామదాసు ధ్యాన మందిరం నందు ఆయన ప్రత్యేక పూజలు చేశారు. భక్త రామదాసు ధ్యాన మందిరం ఆవరణలోని భక్త రామదాసు కాంస్య విగ్రహం వద్ద పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ కు భక్త రామదాసు విద్వత్



కళాపీఠం అధ్యక్షుడు సాధు రాధాకృష్ణమూర్తి శాలువా కప్పి మేమెంటో అందజేసి ఘనంగా సన్మానించారు. అంతకు ముందు జరిగిన సభలో ముఖ్యఅతిథి ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ మాట్లాడుతూ భక్త రామదాసు జయంతి ఉత్సవాల్లో పాల్గొనడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. తాను చిన్నప్పుడు ఇక్కడ సెలవులకు వచ్చేవాడిని, ఇప్పుడు అతిథిగా వచ్చానన్నారు. భక్త రామదాసు జన్మించిన చోట జన్మించడం నేలకొండపల్లి వాసుల అదృష్టమన్నారు. నేలకొండపల్లి గొప్ప ఆధ్యాత్మిక కేంద్రంగా చరిత్ర చెబుతోందన్నారు. రామదాసు కు చిన్ననాటి నుంచి శ్రీరాముని మీద అమితమైన భక్తి ఉండేదన్నారు. 12 ఏళ్లు రామదాసు జైల్లో ఉండి కూడా తన ఇష్ట దైవమైన శ్రీరాముని నిందించలేదని ఆయన చెప్పారు. అందరూ భక్తి భావంతో మెలగాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, భక్త రామదాసు సర్వీస్ సొసైటీ మాజీ అధ్యక్షులు గెల్లా జగన్ మోహన్ రావు, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ కనమర్లపూడి రమేష్, భక్త రామదాసు విద్యుత్ కళా పీఠం అధ్యక్షులు సాదు రాధాకృష్ణమూర్తి, ప్రతినిధులు పెండ్యాల గోపాల కృష్ణమూర్తి, కంచర్ల దేవి ప్రసాద్, ఓరుగంటి నారాయణరావు, మన్నే కోటేశ్వరరావు, కనమర్లపూడి శ్రీధర్, కడియాల నరేష్, రాయపూడి రోహిత్, కైలాసపు వెంకటేశ్వర్లు, భవనాసి దుర్గారావు, భక్త రామదాసు ధ్యాన మందిరం అర్చకులు సౌమిత్రి రమేష్, సంగీత కళాకారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో బి ఆర్ఎస్ టికెట్ ఇస్తే పోటీ చేస్తా

### పార్టీ నిర్ణయమే శిరోధర్యం పుష్పాల అనంతరామ

__*వైరా టౌన్ జనవరి 24 (ప్రభాతవార్త)*__

వైరా మున్సిపాలిటీకి త్వరలో జరగనున్న ఎన్నికల నేపథ్యంలో బి ఆర్ ఎస్ పార్టీ పెద్దలు ఆదేశిస్తే మున్సిపాలిటీలోని జనరల్ వార్డులలో ఎక్కడి నుంచైనా పోటీ చేసేందుకు వైరా పట్టణ నాయకులు వరసిద్ధి వినాయక మందిరం చైర్మన్ పుష్పాల అనంతరామయ్య ఉన్నట్లు తెలుస్తుంది. గతంలో అనంతరామయ్య ఎంపీటీసీ ఎన్నికల్లో పోటీ చేశారు పార్టీలోఉంటూ ఎన్నో కార్యక్రమాల్లో పాల్గొని పార్టీ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నారు. ఒకటో వార్డులో బి.ఆర్ఎస్ అభివృద్ధిలో అవార్డు నాయకులతో కలిసి ఎన్నో కార్యక్రమాలు పాల్గొని పార్టీని ముందుకు నడిపించేందుకు అందరితో కలిసి ప్రయాణించాడు, ప్రస్తుతం మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం ఆదేశిస్తే జనరల్ వార్డులలో ఎక్కడి నుంచైనా పోటీ చేస్తానని పుష్పాల అనంతరామయ్య తెలుపుతున్నాడు. . అనంతరామయ్యను వివరణ అడగగ బి ఆర్ఎస్ అగ్ర నాయకత్వం ఎలాంటి నిర్ణయం తీసుకున్న దానికి



అనుగుణంగా పనిచేస్తానని ,వారు ఆదేశిస్తే జనరల్ వార్డులలో ఎక్కడ నుంచి అయినా తప్పకుండా పార్టీ నిర్ణయాన్ని కట్టుబడి పోటీ చేస్తానని పుష్పాల అనంతరామయ్య తెలుపుతున్నారు.




## ఆచార్లగూడెం గ్రామంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం సర్పంచ్ కృషి

__*నేలకొండపల్లి జనవరి 24 ప్రభాతవార్త :*__

ఆచార్లగూడెం గ్రామంలో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించే దిశగా గ్రామ పంచాయతీ కీలక చర్యలు చేపట్టింది. గ్రామ సర్పంచ్ కొలిక పొంగు ఉప్పలమ్మ ఆధ్వర్యంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి నాగేశ్వరావు



సమన్వయంతో నూతన తాగునీటి పైపులైన్ ఏర్పాటు పనులు శనివారం ప్రారంభించారు.గ్రామం లోని పలు వార్డుల్లో తాగునీరు సక్రమంగా అందక ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో ప్రజల అవసరాలను గుర్తించి ఈ పనులు చేపట్టినట్లు గ్రామ సర్పంచ్ కొలికపొంగు ఉప్పలమ్మ తెలిపారు. పైపులైన్ పనులు పూర్తయితే ప్రతి ఇంటికి పరిశుభ్రమైన తాగునీరు అందుబాటులోకి వస్తుందని చెప్పారు.కార్యదర్శి నాగేశ్వరావు పనుల పర్యవేక్షణను స్వయంగా నిర్వహిస్తూ నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా గ్రామ సర్పంచ్ కొలికపొంగు ఉప్పలమ్మ, గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు చేపట్టిన తాగునీటి పైపులైను పనుల ఏర్పాటు కోసం చేస్తున్న కృషిని గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు.

## అంగన్వాడీల్లోనే మెరుగైన సదుపాయాలు...

### ఎర్రగడ్డ తండా, కొత్తూరు గ్రామాల్లో పిల్లలకు దుస్తుల పంపిణీ...

__*కూసుమంచి, జనవరి 24 (ప్రభాతవార్త ) :*__

అంగన్వాడి కేంద్రాల్లోనే పిల్లలకు మెరుగైన సౌకర్యాలు అందుతాయని పాలేరు సెక్టార్ సూపర్వైజర్ పుష్పలత అన్నారు. శనివారం ఎర్రగడ్డ తండా గ్రామంలో నిర్వహించిన అంగన్వాడీ పిల్లలకు ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జరుపుల అనసూర్య, ఉపసర్పంచ్ కూడావత్ హరిబాబు హాజరై చిన్నారులకు దుస్తులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో విద్యను అభ్యసించే చిన్నారులకు ప్రభుత్వం ఒకే రకమైన దుస్తులు ఉండాలని, పేద, ధనిక తారతమ్యాలు లేకుండా ఏకరూప దుస్తులు ఉంటే పిల్లలు ఆసక్తితో పాఠశాలకు వస్తారని ప్రభుత్వం ఒక మహోన్నతమైన లక్ష్యంతో పిల్లలకు దుస్తులు పంపిణీ చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా నూతనంగా సర్పంచ్ ఎన్నికల్లో సర్పంచ్ గా వైస్ సర్పంచిగా ఎంపికైన ప్రజాప్రతి నిధులను అంగన్వాడీ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎర్రగడ్డ తండా దుబ్బ తండ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, అనంత్, అంగన్వాడీ టీచర్లు బద్రి భాయ్, భారతి, అనురాధ, వివో నాగమణి, ఆశా వర్కర్ పుల్లమ్మ, పిల్లల తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు. అనంతరం అదే సెక్టార్ పరిధిలోని కొత్తూరు గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లోడిగా నీలకంఠం, ఉప సర్పంచ్ లోడిగా వెంకటరమణ లు పాల్గొని విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి సూపర్వైజర్ పుష్పలత ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ సదుపాయాలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందించబడుతుందని గర్భిణీలు, బాలింతలు, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు ఎం జ్యోతి, టి అనురాధ, వివో నాగమణి, ఆశ వర్కర్, పిల్లల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన చేసిన ఎమ్మెల్యే

## కోటి యాభై లక్షల పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు

## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

చంద్రుగొండ ప్రభాతవార్త



చంద్రుగొండ మండలంలో అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ శనివారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు, చేశారు. ముందుగా చంద్రుగొండ రైతు వేదికలో రైతులకు వ్యవసాయ పనిముట్లను పంపిణీ చేశారు. అలాగే ఇటీవల పలు ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్స పొందిన బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ 10 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. అలాగే 19 కళ్యాణ లక్ష్మి ౹ ఒకటి షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఇమ్మడి రామయ్య బంజర్ లో రూ 15 లక్షలతో పాఠశాల ప్రహరీ గోడ సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. చంద్రుగొండలో రూ 25 లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు. రావికంపాడులో రూ 15 లక్షలతో నిర్మించబోయే స్కూలు ప్రహరీ గోడా, సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు. దుబ్బ తండాలో రూ 10 లక్షలతో నిర్మించబోయే స్కూల్ ప్రహరీ గోడకు శంకుస్థాపన, పోకలగూడెంలో రూ 5 లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్డు శంకుస్థాపన, బాల్య తండా లో రూ 9 లక్షలతో నిర్మిస్తున్న స్కూలు ప్రహరీ గోడకు శంకుస్థాపన, వెంకటాయతాండ గ్రామంలో 30 లక్షలతో నిర్మిస్తున్న డ్రైనేజీ, రూ 10 లక్షలతో నిర్మిస్తున్న స్కూలు ప్రహరీ గోడకు శంకుస్థాపన చేశారు. సామ్య తండాలో రూ 10 లక్షలతో స్కూల్ ప్రహరీ గోడకు శంకుస్థాపన, బాలిపుటలో రూ 5 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డుకు శంకుస్థాపన, బెండలపాడు గ్రామంలో ఐదు లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్డు కు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు ఇస్లావత్ రుక్మిణి, బొర్రా లలిత, గుగులోత్ బాబు, ధరావత్ రామారావు, ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు, తహశీల్దార్ బి సంధ్యారాణి, ఎంపీడీవో బయ్యారపు అశోక్, అగ్రికల్చర్ ఏడి ఏవో జి వినయ్, జిల్లా దిశా కమిటీ సభ్యులు బొర్రా సురేష్, ఉప సర్పంచ్ అంతటి రామకృష్ణ, జిల్లా నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి మాలోత్ బోజ్యానాయక్, సారేపల్లి శేఖర్, ద్రోనవల్లి చలపతిరావు, మండల అధ్యక్షుడు దారం గోవిందరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు తుమ్మలపల్లి సురేష్, ఆర్కే నాయుడు, కాశీ విశ్వనాధ్, బుంగ శ్రీను, ఎస్కే ఇమ్రాన్, తదితరులు పాల్గొన్నారు.




# రోడ్డు భద్రతపై పోలీసుల ప్రత్యేక నిఘా

## నిబంధనలు పాటిస్తేనే సురక్షిత ప్రయాణం

## అరైవ్ అలైవ్ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య, డీఎస్పీ చంద్రభాను పిలుపు

ఇల్లందు, జనవరి 24, ప్రభాతవార్త:

బాధ్యతతో వాహనాలను నడిపినప్పుడే ప్రమాదాలు నివారించవచ్చని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. ఇల్లందు లో రోడ్డు భద్రత మహోత్సవాలు, అరైవ్ , అలైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష ్యంగా ఇల్లందు బస్టాండ్ ఏరియాలో నిర్వహించడం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఇల్లందు డిఎస్పి చంద్రభాను, సీఐ తాటిపాముల సురేష్, ఎస్సై హసీనా, డిపో ఇన్చార్జి సునీత ఈరోజు ఆర్టీసీ డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు రోడ్డు భద్రతా నియమాలు, ట్రాఫిక్ నిబంధనలపై వాహనదారులు, డ్రైవర్లు, ప్రజలకు అవగాహన కల్పించే విధానంగా ఖిట్రాఫిక్ రూల్స్ పాటిధం రోడ్డు ప్రమాదాలు నివారిద్దాం పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, డి.ఎస్.పి లు మాట్లాడుతూ... రోడ్డు ప్రమాదాలు నివారించడానికి వాహనదారులు హెల్మెట్, సీటుబెల్ట్ తప్పనిసరిగా వినియోగించాలని, మితిమీరిన వేగంతో వాహనాలు నడపరాదని, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రాణనష్టం జరిగే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ట్రాఫిక్ సిగ్నల్స్, జీబ్రా క్రాసింగ్, లైన్ డిసిప్లిన్ పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని సూచించారు. అలాగే కుటుంబ సభ్యులకు, స్నేహితులకు కూడా ఈ నియమాల ప్రాముఖ్యతను తెలియజేయాలని అధికారులు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తేనే రోడ్డు ప్రమాదాలను నివారించి, ప్రాణాలను కాపాడుకోవచ్చని అన్నారు. ఈ సందర్భంగా వాహనదారులు, డ్రైవర్లు, ప్రజలు రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించి, అరైవ్ , అలైవ్ అంటే ఇంటి నుండి సురక్షి తంగా వెళ్లి, సురక్షి తంగా తిరిగి ఇంటికి చేరుకోవడమేనని స్పష్టం చేశారు.



# ఏదులాపురం మున్సిపల్ పోరు

## కాంగ్రెస్‌లోకి వలసల జోరు!

## 'చేరికల' జోరుతో కారు బేజారు..

## 4వ వార్డులో గులాబీకి షాక్

ఏదులాపురం మున్సిపాలిటీ, ప్రభాతవార్త

ఏదులాపురం మున్సిపాలిటీలో ఎన్నికల నగారా మోగకముందే రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. అధికార కాంగ్రెస్ పార్టీ తన వ్యూహాలకు పదును పెడుతుండటంతో, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీకి చెందిన కీలక నేతలు హస్తం గూటికి క్యూ కడుతున్నారు. శనివారం 4వ వార్డులో బీఆర్ఎస్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆ వార్డులో పట్టున్న కీలక నేతలు అరెంపుల జ్యోతి, అరెంపుల బ్రహ్మం దంపతులు తమ అనుచరులతో కలిసి గులాబీ జెండాను విడనాడి హస్తం గూటికి చేరారు. తాజాగా అరెంపుల దంపతులతో పాటు మరో 15 కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి వీరందరికీ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా తుంబూరు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ... క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీకి పెరుగుతున్న ఆదరణకు ఈ వలసలే నిదర్శనమన్నారు. ఏదులాపురం అభివృద్ధి మంత్రి పొంగులేటితోనే సాధ్యమన్నారు.

# రెండో రోజు క్రీడలు ప్రారంభించిన ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి.రాహుల్



పాల్వంచ టౌన్, జనవరి 24 ప్రభాతవార్త:

శనివారం కిన్నెరసాని క్రీడా మైదానంలో గిరిజన సంక్షేమ శాఖ ఐటిడిఎ భద్రాచలం , ఖమ్మం జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు రెండవ రోజు క్రీడా పోటీలను ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి బి.రాహుల్ ఘనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... నిత్యం విధి నిర్వహణలో బిజీ బిజీ గా ఉంటూ గిరిజన విద్యాభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు మానసిక ఉల్లాసం కోసం ఈ క్రీడలు దోహదపడతాయని అన్నారు. క్రీడా పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులు ఆడిన ఆటలు అందరిని ఆకర్షించాయని, మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారనేది నేడు జరిగిన ఆటలే నిదర్శనం అని అన్నారు. అందరితో కలిసి ఆటవిడుపుగా సరదాగా ఆడటం మనసుకు చాలా ఉల్లాసం కలిగిందని, ఉద్యోగులు ఉపాధ్యాయులు అందరూ కలిసి వారికి నచ్చిన క్రీడలలో పాల్గొని ప్రతి ఒక్కరు గెలవాలని తపనతోనే ఆడారని అన్నారు. ఏ పి ఓ జనరల్ డేవిడ్ రాజ్, ఐటిడిఏ భద్రాచలం డిప్యూటీ డైరెక్టర్ అశోక్ క్రీడాకారులను ఉత్సాహపరిచారని, మానసిక శారీరక ఒత్తిడికి గురవుతున్న ఉద్యోగ ఉపాధ్యాయులకు మానసిక ఉల్లాసం కొరకు ఈ క్రీడలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఐటిడిఎ పిఓ గా బాధ్యతలు చేపట్టిన నుండి గిరిజన విద్యార్థుల విద్యాభ్యాసం మెరుగుపడడానికి ఎన్నో రకాల ప్రణాళికలు తయారుచేసి వారి విద్యాభివృద్ధికి పాటుపడుతున్నానని, జాతీయ స్థాయిలో గిరిజన విద్యార్థులు క్రీడలో రాణించ డానికి నా వంతు సహకారం అందిస్తున్నానని, ఉద్యోగులను ఉత్సాపరడం కోసం ఈ క్రీడలు నిర్వహించానని, వారితోపాటు క్రీడలలో పాల్గొనడం వలన నేను చదువుకున్న రోజులు గుర్తుకు వచ్చాయని అన్నారు. ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొనడం వలన ఈ క్రీడలు విజయవంతం అయ్యాయని అందుకు సహకరించిన క్రింది స్థాయి సిబ్బందిని మొదలుకొని పై స్థాయి వరకు అందరికీ అభినందిస్తున్నట్లు ఆయన అన్నారు. వివిధ క్రీడలలో గెలుపొందిన పురుషులు, మహిళలు వాలీబాల్ లో పురుషులలో మొదటి బహుమతి, టీంబి భద్రాచలం టీం సి ద్వితీయ బహుమతి, మహిళలో ప్రథమ బహుమతి దమ్ముపేట బి టీం, ద్వితీయ బహుమతి ఏ టీం, టెన్నికాయిట్ లో ప్రథమ బహుమతి భద్రాచలం బీ టీం పురుషులు, ద్వితీయ బహుమతి ఖమ్మం బి టీం, 50 మీటర్ల రన్ పురుషులు మొదటి స్థానం దశరథ్, రెండవ బి సేన ఖమ్మం, 3వ స్థానం, రాకేష్ సాధించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం డిడి విజయలక్ష్మి, భద్రాద్రి మరియు ఖమ్మం ఏసిఎంఓ లు రాములు, కె.రమేష్, దమ్ముపేట ఏటీడీవో చంద్ర మోహన్, ఇల్లందు భారతి దేవి, వైరా పి రమేష్, ఖమ్మం సత్యవతి, స్పోర్ట్స్ ఆఫీసర్ బొల్లి గోపాలరావు, మరియు సహచర ఏ ఎస్ ఓ లు కె.వెంకట్ నారాయణ, ఎస్ నాగేశ్వరరావు, పిజిహెచ్ఎంలు, ఉపాధ్యాయులు, పిడి, పీఈటీలు పాల్గొన్నారు.

# విద్యార్థినిలు అపరిచితుల పట్ల జాగ్రత్తగా ఉండాలి



ఇల్లందు, జనవరి 24, ప్రభాతవార్త

విద్యార్థినిలు అపరిచితుల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని ఎస్టి ఆశ్రమ హై స్కూల్ లో జాతీయ బాలికల దినోత్సవం అని పురస్కరించుకొని న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ విద్యార్థులు చదువులో పోటీపడి ఉపాధి సాధించి తల్లిదండ్రులకు ఉన్న ఊరికి దేశానికి మంచి పేరు తేవాలని సూచించారు. కొన్ని ప్రాంతాల్లో విద్యార్థులపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారని, విద్యార్థులపై లైంగిక వేధింపులకు పాల్పడితే చాలా కఠినమైన శిక్షలకు గురి అవుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కాంపల్లి ఉమామహేశ్వరరావు, న్యాయవాది వీరేందర్, పాఠశాల హెచ్ఎం సుజాత, ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పుట్టిన ఊరుకి సేవ చేయటం అదృష్టం..

### జడల రవి చిన్నగోపతిలో మెగా హెల్త్ క్యాంపుకు విశేష స్పందన..

*కొణిజర్ల జనవరి 24 ప్రభాత వార్త:*

మారుమూల గ్రామంలో పుట్టి ఎవరైనా ఉన్నతమైన స్థాయిలోకి వెళ్ళిన వారు గ్రామాన్ని మర్చిపోకుండా తాము పుట్టిన ఊరికి సేవ చేయటం, పూర్వజన్మ సుకృతమని హెడ్ కానిస్టేబుల్ జడల రవి అభిప్రాయపడ్డారు. మండల పరిధిలోని చిన్నగోపతి గ్రామంలో తమ్మిశెట్టి హస్పటల్, హైదరాబాద్ యశోద హాస్పిటల్ వారి సంయుక్త ఆధ్వర్యంలో శనివారం మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఏర్పాటుచేసిన ఈ హెల్త్ క్యాంపు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కొణిజర్ల పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ జడల రవి, స్థానిక గ్రామ సర్పంచ్ సవల్ల నాగేశ్వరరావు హాజరై హెల్త్ క్యాంపును, ఈసిజి సెంటర్ ను ప్రారంభించారు. ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ జన్మనిచ్చిన తల్లిని, పుట్టిన ఊరుని ఎవరు మర్చి పోవద్దని మనం సంపాదించిన సంపాదనలో గ్రామానికి ఎంతో కొంత ఖర్చు చేస్తూ ఏదోరకంగా సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహించాలని వారు సూచించారు. కూలి నాలి చేసుకునే నిరుపేద కుటుంబాలు ఖరీదైన వైద్యానికి దూరమవుతున్నారని అలాంటిది మన గ్రామంలో అన్ని వసతులతో కూడిన హెల్త్ క్యాంపు ఏర్పాటు చేయటం చాలా అభినందనీయమని ఈసందర్భంగా నిర్వాహలను కొనియాడారు. ఈభూప్రపంచంలోడబ్బు లేని వారు ఉండొచ్చు కానీ జబ్బు లేని వారు ఎవరూ లేరని ఈ హెల్త్ క్యాంపులో బీపీ, షుగర్, కంటిచూపు, ఇతర జబ్బులకు హైదరాబాద్ యశోద హాస్పిటల్ కి సంబంధించిన డాక్టర్లు గుండె జబ్బు తో పాటు ఎముకల, గైనకాలజీ మరియు జనరల్ మెడిసిన్ సంబంధించిన డాక్టర్లు హాజరై పరీక్షలు నిర్వహించటంతో పాటు, వాసన్ ఐ కేర్ కంటి వైద్య నిపుణులు కంటి పరీక్షలు నిర్వహించి రోగులకు ఉచితంగా మందులు ఇవ్వడం చాలా సంతోషమని ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. హెల్త్ క్యాంపు కు వచ్చిన సుమారు 400 మందికి పరీక్షలు నిర్వహించిన అనంతరం ఉచితంగా మందులను అందించారు. ఈ కార్యక్రమంలో తమ్మిశెట్టి హాస్పిటల్ డాక్టర్ మహేశ్వర రావు, డాక్టర్ రవి, సాయికిరణ్ ప్రియ, ఉమాదేవి, కంటి వైద్య నిపుణులు రేణుక, వెంకటేష్ రామకృష్ణ, ఉప సర్పంచ్ తమ్మిశెట్టి విజయలక్ష్మి, గ్రామ కార్యదర్శి జ్యోతి, మాజీ సర్పంచ్ పొట్లపల్లి జీడియ, సవల ముత్తయ్య, డేరంగుల లక్ష్మయ్య, బండారు మల్లయ్య, సామాజిక సేవా కార్యకర్తలు దునుకు వేలాద్రి, పగడాల నగేష్, శంకర్రావు, కందిబండ రామారావు, హనుమయ్య, బుర్రి కొండయ్య, సాంబయ్య, లింగాలపేసురత్నం తదితరులు పాల్గొన్నారు.



## మన ఇసుక మన వాహనం యాప్ పై

## అవగాహపాలకవర్గాలతో సమన్వయంగా పనిచేయాలి

### కార్యదర్శులకు ఎంపీ ఓ సూచన

*కారేపల్లి జనవరి 24 ప్రభాతవార్త*

గ్రామపంచాయతీలో మన ఇసుక మన వాహనం యాప్ పై అవగాహన కల్పించేందుకు వీలుగా శనివారం ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశాన్ని ఎంపీడీవో శ్రీనివాసరావు ఎమ్మార్వో రమేష్ ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్ లు ఏర్పాటు చేశారు. గూగుల్ మీట్ ద్వారా డిపిఓ రాంబాబు వివరించారు. తెలంగాణలో ఇసుక అక్రమ రవాణాను అరికట్టి.. సామాన్యులకు తక్కువ ధరకే ఇసుకను అందించేందుకు ప్రభుత్వం ఖిమన ఇసుక వాహనంఖి యాప్ను తీసుకువచ్చింది. అన్నారు. ప్రస్తుతం కరీంనగర్, నిజామాబాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ఈ విధానాన్ని ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. వినియోగదారులు ఆన్లైన్లో బుక్ చేసుకుంటే 24 గంటల్లోపు నేరుగా ఇంటికే ఇసుక సరఫరా అవుతుంది. ఇసుక వాహనాలకు జీపీఎస్ ట్రాకింగ్ అమర్చడం వల్ల అక్రమ రవాణాను సులభంగా గుర్తించ వచ్చని స్మార్ట్ఫోన్ లేని వారు పంచాయతీ కార్యదర్శి ద్వారా కూడా బుకింగ్ చేసుకోవచ్చు. పేర్కొన్నారు. పాలకవర్గాలతో సమన్వయంగా పనిచేయాలినూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ పాలకవర్గాల లతో కార్యదర్శులు సమన్వయంగా పనిచేయాలని ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్ సూచించారు. పంచాయితీలలో ప్రధానంగా నిబంధనలకు అనుగుణంగా గ్రామ సభలు ఏర్పాటు చేసి వివిధ పనులకు సంబంధించి తీర్మానాలు చేసుకోవాలన్నారు. పంచాయతీలలో పచ్చదనం పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ ఎప్పటికప్పుడు త్రాగునీటి సరఫరా ఇతర అంశాలపై దృష్టి సారించాలన్నారు. తప్పనిసరిగా సమయపాలన పాటిస్తూ విధుల నిర్వహణలో ఎలాంటి నిరక్ష్యం వహించవద్దని హెచ్చరించారు. నూతన సర్పంచులకు పంచాయతీరాజ్ చట్టం పట్ల పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తూ ముందుకు సాగాలని తెలిపారు



## కొమ్ముగూడెం పంచాయతీ కార్యాలయానికి శంకుస్థాపన

### నిర్మాణపు పనులు చురుకుగా సాగాలిగ్రామ సర్పంచి

*కారేపల్లి జనవరి 24 ప్రభాతవార్త*

సింగరేణి మండలం కొమ్ముగూడెం నూతన గ్రామపంచాయతీ కార్యాలయ నిర్మాణ పనులకు శనివారం గ్రామ సర్పంచ్ కల్తి భద్రయ్య స్థలదాత కరపటి భద్రమ్మ లు శంకుస్థాపన చేశారు. పంచాయతీ కార్యాలయానికి సంబంధించి గ్రామానికి చెందిన కల్తి భద్రమ్మ స్థలాన్ని దానంగా ఇచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన పంచాయతీకి భవనం లేకపోవడంతో అద్దె ఇంట్లోనే నిర్వహిస్తున్నామన్నారు. సంబంధిత కాంట్రాక్టర్ నిర్మాణపు పనులు వేగవంతంగా జరిగేలా చూడాలన్నారు. పంచాయతీ కార్యాలయానికి స్థలాన్ని దానంగా ఇచ్చిన భద్రమ్మ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లోకేశ్వరి ఉప సర్పంచ్ పూణెం రమ వార్డు సభ్యులు నరేష్ శీను భవాని విష్ణుమూర్తి హరీష్ గ్రామస్తులు పూణెం వెంకటేశ్వర్లు సత్యం నరసింహారావు షర్టు వీరభద్రం పుల్లయ్య రాజు అశోక్ కుమార్ శీను జగన్ సీతారాములు అన్నపూర్ణ కోటమ్మ రజిత లాలమ్మ వెంకన్న సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామీణ వైద్యులకు ప్రభుత్వం భద్రత కల్పించాలి

### సంక్షేమమే యూనియన్ లక్ష్యం

### హక్కుల సాధనకై మహాసభ ఏర్పాటు

### గ్రామీణ వైద్యులకు ప్రభుత్వం గుర్తింపునివ్వాలి

### సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్ష పిట్టల

*కారేపల్లి జనవరి24: ప్రభాతవార్త*

గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యులకు ప్రభుత్వం భద్రత కల్పించాలని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు అన్నారు. శనివారం మండల కేంద్రమైన కారేపల్లిలో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే 24వ మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పిట్టల నాగేశ్వరరావు, అనంతారపు వెంకటాచారి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ రాజకీయ పార్టీకి సంబంధం లేకుండా గ్రామీణ వైద్యుల సంక్షేమమే యూనియన్ లక్ష్యంగాపని చేస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ వైద్యులకు ప్రభుత్వమే శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్ అందజేయాలని కోరారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యుల హక్కుల సాధన కొరకే ఈనెల 25న ఖమ్మం పట్టణంలోని కృష్ణ ఫంక్షన్ హాల్ లో 24 మహాసభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మారుమూల పల్లెలలో ప్రతి నిమిషం ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యులకు గుర్తింపు ఇచ్చే విధంగా ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. గుర్తింపు నిచ్చేందుకు ఆర్.ఎం.పి పి ఎం పి లకు పారామెడికల్ బోర్డు ద్వారా శిక్షణా తరగతులు ఏర్పాటు చేసి పూర్తిస్థాయి శిక్షణ ఇచ్చి ప్రాథమిక వైద్యం చేసుకొనేందుకు సర్టిఫికెట్లు అందజేయాలన్నారు. ప్రభుత్వం అందించే వైద్య సేవలలో గ్రామీణ వైద్యులకు భాగస్వామ్యం కల్పిస్తే గ్రామస్థాయిలో పూర్తి విజయవంతం అవుతుందన్నారు. ఈ మహాసభకు విశిష్ట అతిథులుగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జి మంత్రి వాకిటి శ్రీహరి, డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ ఖమ్మం జిల్లా డీఎంహెచ్ఓ రామారావు, అనుభవ వైద్యుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు చొప్పరి శంకర్ ముదిరాజ్ తోపాటు పలువురు రాష్ట్ర నాయకులు పాల్గొంటారన్నారు. ఈనెల 25న జరిగే మహాసభకు ఉమ్మడి ఖమ్మం ఉమ్మడి వరంగల్ జిల్లాల నుండి గ్రామీణ వైద్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్రిమిన వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతారపు వెంకటాచారి, జిల్లా ఉపాధ్యక్షులు నారపోగు సుదర్శన్, గరిడేపల్లి వెంకటరామయ్య, ఆకారపు రఘు, సింగరేణి మండల అధ్యక్షులు మండేపూడి బీరయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు.



## కేజీబీవీలో బాలికల దినోత్సవం

## వివిధ పోటీలు నిర్వహన

*కారేపల్లి జనవరి 24 ప్రభాతవార్త*

మండల కేంద్రమైన కారేపల్లి లో జాతీయ బాలికల దినోత్సవం నో బ్యాక్ డే కార్యక్రమాన్ని ప్రత్యేక అధికారిని ఝాన్సీ సౌజన్య ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా విద్యార్థులకు చిత్రలేఖనం ఉపన్యాసం నృత్యం నాటికలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎంత ఉత్సాహంగా పాల్గొన్నారుఈ సందర్భంగా స్పెషల్ అధికారి ఝాన్సీ సౌజన్య మాట్లాడుతూ "అమ్మాయి చదివితే ఆ కుటుంబమే కాదు, దేశమే వెలుగుతుంది." నేడు యుద్ధ విమానాలను నడపడం నుండి అంతరిక్ష పరిశోధనల వరకు ప్రతి రంగంలోనూ మహిళలు తమ సత్తా చాటుతున్నా ర న్నారు. అయితే, నేటికీ సమాజంలో ఉన్న వివక్షను రూపుమాపి, బాలికలకు సమాన హక్కులు కల్పించాలనే లక్ష్యంతో ప్రతి ఏటా జనవరి 24న ఖిజాతీయ బాలికా దినోత్సవంఖి జరుపుకుంటున్న టు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న బేటీ బచావో బేటీ పఢావో కార్యక్రమం ద్వారా: లింగ వివక్షనుఅరికట్టి, ఆడపిల్లలను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయాలు: ద్వారా వెనుకబడిన ప్రాంతాల్లోని బాలికలకు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో ఎం విజయలక్ష్మి మమత విజయకే కవిత స్వాతి తదితరులు పాల్గొన్నారు. ఈ విద్యా సంవత్సరం నుంచి నెలలో నాలుగో శనివారం బడుల్లో బ్యాగ్స్ డేను పాటించాలని నిర్ణయించారు.

